**నేటి కందం- నేటికి అందం**

పదునైన వార్తలను-కో
విదులెల్లరు గోరునటుల వినిపించుటకై
సదమల నిర్వహణమ్మును
పదుగురు మెచ్చగ ప్రసారభారతి వచ్చెన్

(6-9-1990 ప్రసారభారతి చట్టమైన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

**చురక**

విపత్తులో బురద
వరద రాజకీయం
ఆపన్నుల ఆదుకొనక
అది చేస్తే హేయం
ఆపార్టీ ఈ పార్టీ అనే
అనవసర రాద్ధాంతం
మనుషుల ఆదుకొనుడే
మానవతా సిద్ధాంతం

-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ శుక్రవారం 6-9-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:30 పేజీలు:6 వెల: రూ.1/-

## సింగూర్ కు వరద శుభ సూచకం.. దామోదర రాజనర్సింహ..

-పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
-సింగూరు నీటిని విడుదల చేసిన మంత్రి

మెదక్, సెప్టెంబర్ 5 : సింగూర్ ప్రాజెక్టులోకి వరద నీరు రావడం శుభ సూచకమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



అన్నారు.

సింగూర్ లోకి భారీగా వరదనీరు వచ్చి చేరి ప్రాజెక్టు నీటి సామర్థ్యానికి చేరుకోవడంతో గురువారం మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతితో కలిసి ప్రాజెక్ట్ వద్ద 4, 6 నెంబర్లకు సంబంధించిన గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదిలారు.

దీనికి ముందు మంత్రి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద పరిస్థితి, తదితర వివరాలను అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి అన్నారు. రెండు గేట్లు 1.50 మీటర్ల పైకెత్తి 16,284 క్యూసెక్కుల నీటిని వదిలారు. జెన్ కో ద్వారా 2,822 క్యూసెక్కులు, మొత్తం19,106 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మంత్రి వెంట ప్రాజెక్టు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారుల చర్యలు చేపట్టాలి.

-ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.
-మంజీరా బ్యారేజ్ ను సందర్శించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.



సంగారెడ్డి, సెప్టెంబర్ 5 :(నేటి నిజం ప్రతినిధి):జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాణ ఆస్తి నష్టం కాకుండా అధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.

సోమవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు,మాజీ ఎమ్మెల్యే పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లతో కలిసి సంగారెడ్డి మండలంలోని మంజీరా బ్యారేజ్ ను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వర్షాల కారణంగా ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు . జిల్లాలోని ఆందోల్ , న్యాల్కల్ , బొల్లారం తదితర మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయినందున ఆయా ప్రాంతాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించినట్లు తెలిపారు.

సంగారెడ్డి జిల్లాలోని మంజీరా బ్యారేజ్ పూర్తి నీటి సామర్థ్యం ఒకటిన్నర టీఎంసీలు కాగా బ్యారేజ్ పూర్తిగా నిండడంతో ఒక గేటు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నట్లు తెలిపారు . ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో 2300 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 3100 క్యూసెక్కులు నీటిని కిందికి వదులుతున్నట్లు మంత్రి తెలిపారు.

దీంతో మంజీరా తీరా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. వర్షాలలో సహాయక చర్యలు చేపట్టడానికి జిల్లా స్థాయిలో సంగారెడ్డి కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నట్లు తెలిపారు.

కంట్రోల్ రూమ్ కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

విద్యుత్ శాఖకు సంబంధించి ప్రత్యేకంగా సంగారెడ్డిలోని ఎస్ఈ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చెరువులు కుంటలు వాగులలో భారీగా వరద నీరు వస్తున్నడంతో నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తమై అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

చెరువులో వాగులు వంకల వైపు ప్రజల వెళ్లకుండా చూడాలని రెవెన్యూ పోలీస్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రోడ్లపై వాగులు ప్రవహిస్తున్న చోట్ల అవసరమైతే బారికేడ్ లు ఏర్పాటు చేసి ప్రజలు , వాహనాలు వెళ్లకుండా జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

48 గంటల్లో కూడా భారీ వర్షాలు జిల్లాలో పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని జిల్లాలో ప్రాణనష్టం జరగకుండా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

నీట మునిగిన పంట పొలాలకు, వర్షాల వల్ల కూలిన ఇండ్లకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు.

అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జిల్లా అధికారులతో భారీ వర్షాలపైసమీక్ష నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రూపేష్, ఇరిగేషన్ ఎస్ ఈ యేసయ్య, జిల్లా అటవి శాఖ అధికారి శ్రీధర్ రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఇక ఎలక్ట్రిక్ వాహనాలకు సబ్సిడీ అవసరం లేదు..!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 : ఎలక్ట్రిక వాహనాలపై సబ్సిడీ తొలగింపుపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలకు సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరం లేదని, వినియోగదారులు ఎలక్ట్రిక్, సీఎన్జీ వాహనాలను సొంతంగా ఎంచుకుంటారన్నారు. బీఎన్ఈఎఫ్ సమ్మిట్‌లో నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. మొదట్లో ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి అయ్యే ఖర్చు ఎక్కువగా ఉండేదన్నారు. డిమాండ్ పెరగడంతో ఉత్పత్తి వ్యయం తగ్గిందని.. దాంతో సబ్సిడీ అవసరం లేదన్నారు. వాహనదారులు ప్రస్తుతం ఎలక్ట్రిక్, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ వాహనాలను సైతం ఎంచుకుంటున్నారని చెప్పారు. ఈవీ, సీఎన్జీ వాహనాలకు మరింత సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరం లేదని భావిస్తున్నానన్నారు. పెట్రోల్, డీజిల్ వాహనాల కంటే ఈవీ వాహనాలపై జీఎస్టీ తక్కువగా ఉందన్నారు.

'నా దృష్టిలో ఈవీ వాహనాలకు ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరం లేదు. సబ్సిడీ డిమాండ్ ఇకపై సమర్థించబడదు' అని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం హైబ్రిడ్‌తో సహా ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్‌తో నడిచే వాహనాలపై 28శాతం జీఎస్టీ, ఎలక్ట్రిక్ వాహనాలపై 5శాతం జీఎస్టీ వసూలవుతుందన్నారు. ఇంతకు ముందు కేంద్ర పరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఫ్లాగ్‌షిప్ ఎలక్ట్రిక్ మొబిలిటీ అడాప్షన్ స్కీమ్ (ఈఎంఇ) మూడవ దశను రాబోయే నెల రెండు నెలల్లో ఖరారు చేస్తుందని చెప్పారు. పథకానికి సంబంధించిన ఇన్‌పుట్‌లపై ఇంటర్ మినిస్ట్రీయల్ గ్రూప్ పని చేస్తుందని.. హైబ్రిడ్, ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈఎంఇ) పథకం మొదటి రెండు దశల్లోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

## తెలంగాణలో రాబోయే ఐదురోజుల పాటు భారీ వర్షాలు

-ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ

హైదరాబాద్/అమరావతి సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణలో రాబోయే ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నిన్నటి ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఇవాళ వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర ? దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం నగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతిదిశగా వంగి ఉందని.. రాబోయే రెండురోజుల్లో ఉత్తర దిశగా వైపు కదులుతుందని తెలిపింది. ఇక రుతుపవన ద్రోణి సూరత్‌గఢ్, రోహ్‌తక్, ఒరై, మండ్లా మీదుగా వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరంలోని అల్పపీడన కేంద్రం నుంచి ప్రయాణిస్తూ ఆగ్నేయ దిశగా తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉందని తెలిపింది. తెలంగాణలో గురువారం నుంచి ఈ నెల 9 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆసిఫాబాద్, నిర్మల్,నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. అలాగే, ఈ నెల 9 వరకు పలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది.

## చంద్రబాబుకు తృటిలో తప్పిన పెను ప్రమాదం..

విజయవాడ , సెప్టెంబర్ 5 : ముఖ్యమంత్రి చంద్రబాబుకు తృటిలో పెను ప్రమాదమే తప్పింది.. విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో విరామం లేకుండా పర్యటిస్తున్న చంద్రబాబు ఎప్పటికప్పుడు.. ఆయా ప్రాంతాల్లోని బాధితులను పరామర్శిస్తూ.. అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు..యితే, ఈ రోజు మధురానగర్ రైల్వే ట్రాక్ వద్ద సీఎం పర్యటన సందర్భంగా పెద్ద ప్రమాదమే తప్పింది.. వరద పరిస్థితిని చూసేందుకు రైల్వే ట్రాక్ దాటారు చంద్రబాబు . రైల్వే ట్రాక్ వద్ద ఉండగానే రైలు వచ్చేసింది.. ఇక, రైలును చూసి భద్రతా సిబ్బంది అప్రమత్తం కాగా.. రైల్వే ట్రాక్ అవతలి పక్కకు వెళ్లిపోయారు సీఎం . రెయిలింగ్ కు.. రైలుకు మధ్య ఉన్న చిన్నపాటి గ్యాపులోనే ఉండిపోయారు ముఖ్యమంత్రి.. ఇక, రైలు వెళ్లిన అనంతరం బయటకు వచ్చారు . మరోవైపు.. రైలు వెళ్లిపోయిన అనంతరం తన పర్యటనను కొనసాగించారు.

## అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా జలది చెన్నకేశవులు

హైదరాబాద్ సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా రామచంద్రాపురం, సంగారెడ్డికి చెందిన చెన్నకేశవులు జలది నియమితులైనా రు.

ఈమేరకు అంబేద్కర్ సేన, అఖిల భారత సెక్రటరీ రెడ్డిమల్ల శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు జారి చేసారు.

ఈ సందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ అంబేత్కర్ ఆశయాలను సంస్థ లక్షలను ప్రజల్లోకి తెసుకెల్లదానికి తన సహాయ శక్తుల కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన తెలుగు రాష్ట్రాల అంబేద్కర్ సేన కన్వీనర్‌లకు డాక్టర్ రాజీవ్ మీనన్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఇతని సంవస్సరం పాటు పదవిలో కొనసాగనున్నారు.

## 200 ఎకరాలలో ఏఐ సిటీ..

-ఇది తమ డ్రీమ్ ప్రాజెక్ట్ అంటూ వెల్లడి
-ఐటి రంగాన్ని పరిచయం చేసేందుకు ఈ సదస్సు
-కొత్త ఆవిష్కరణలకు సంపూర్ణ ప్రోత్సాహం
-హైదరాబాద్ ఫోర్త్ సిటీలో అందరికి అవకాశాలు
-దేశానికే మార్గదర్శకంగా ఫోర్త్ సిటీ నిర్మాణం
-గ్లోబల్ సమ్మిట్ లో రేవంత్ వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 5 :ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఎఐ కి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో రెండు రోజుల పాటు జరిగే ఎఐ గ్లోబల్ సమ్మిట్ ను రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తో కలిసి ప్రారంభించారు. కాగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సదస్సును నిర్వహిస్తోంది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన రెండు వేల మందికి పైగా కృత్రిమ మేధస్సు రంగంలో ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ప్రారంభ సందర్భంగా AI రోడ్ మ్యాప్ ను ముఖ్యమంత్రి విడుదల చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ, ఐటీ రంగంలో ప్రపంచంలోని ప్రతి ఒక్కరి దృష్టిని ఆకర్షించేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్మించనున్న నాలుగో నగరంలో 200 ఎకరాల విస్తీర్ణంలో ప్రతిష్టాత్మకంగా ఏఐ సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైల్ ఇంజిన్, ఫోటో కెమెరా మొదలు కొని ఇప్పుడు AI కి వచ్చామన్నారు. క్రమంగా టెక్నాలజీ పెరుగుతోందన్నారు.

ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే AI కి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఇతర పరిజ్ఞానం కి చెందిన వారికి అవకాశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి అందరికి అవకాశం ఇస్తున్నామని తెలిపారు. సాంకేతికత, ఆవిష్కరణ లేకుండా సమాజంలో ఏ మార్పు జరగదన్నారు. మొదటి రైలు, ఇంజిన్ ఆవిష్కరణ తరువాత ప్రపంచం పూర్తిగా మారిందన్నారు. విమానం ఆవిష్కరణతో ప్రపంచ స్వరూపమే మారిపోయిందన్నారు. ఇదే క్రమంలో కరెంటు, బల్బు, టీవీ, కెమెరా,




కంప్యూటర్ ఇవన్నీ ప్రపంచ గతిని మార్చడంలో కీలక పాత్ర పోషించాయన్నారు. టెలివిజన్, కంప్యూటర్లు, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ చూడటం మన తరం చేసుకున్న అదృష్టం అన్నారు. ఇవాళ ప్రపంచ సాంకేతికరంగంలో వచ్చిన అత్యుత్తమ ఆవిష్కరణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్నారు.

కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడల్లా కొంత భయం నెలకొంటుందని తెలిపారు. అది మన జీవితాన్ని ఎలా మెరుగుపరుస్తుంది.. అదే సమయంలో ఉద్యోగాలు పోతాయా భయం ఉండటం సహజం అన్నారు రేవంత్. దేశ చరిత్రను పరిశీలిస్తే.. గతంలో వచ్చిన పారిశ్రామిక విప్లవాన్ని సరిగ్గా అనుసరించలేకపోయామని తెలిపారు. భారతదేశ భవిష్యత్తు గురించి మనం ఆలోచిస్తే.. హైదరాబాద్ సిటీలా మరీ సిటీ పరిశ్రమల ఏర్పాటుకు సంపూర్ణంగా సిద్ధంగా లేదన్నారు.

### మా చిత్తశుద్ధిని శంకిచవద్దు..

ఇందుకు సంబంధించిన సవాళ్ళను స్వీకరించడమే కాదు? భవిష్యత్తును సృష్టిస్తామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై తమ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం చాలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ రంగంలో మన భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనుకుంటున్నామన్నారు. తెలంగాణ AI మిషన్, లేదా NASSCOM భాగస్వామ్యంతో T-AIM తెలంగాణలో AI ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేయడంలో తమకు సహకరిస్తాయన్నారు ముఖ్యమంత్రి. ఇండస్ట్రీ నిపుణులతో కలిసి ఆవిష్కరణలను ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందన్నారు. హైదరాబాద్ ను AI హబ్ గా తీర్చిదిద్దబోతున్నామనేందుకు ఈ సదస్సు నిదర్శనం అన్నారు. సిటీ ఆఫ్ ది ఫ్యూచర్‌కి మీ అందరికి స్వాగతం అన్నారు. మనమందరం కలిసి ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప AI హబ్ గా తీర్చిదిద్దే సంకల్పంతో మీరంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## లోయలో పడి నలుగురు ఆర్మీ సిబ్బంది మృతి

సిక్కిం సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సిక్కిం లో రోడ్డు ప్రమాదం సంభవించింది. వాహనం అదుపుతప్పి 700 అడుగుల లోతున్న లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్మీ సిబ్బంది పశ్చిమ బెంగాల్‌లోని పెడాంగ్ నుంచి సిక్కింలోని పాక్యోంగ్ వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. వీరు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి సుమారు 700 నుంచి 800 అడుగుల లోతున్న లోయలో పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. మృతి చెందిన వారంతా పశ్చిమ బెంగాల్‌లోని బినాగురికి చెందిన ఎన్‌రోట్ మిషన్ కమాండ్ విభాగానికి చెందిన వారుగా భారత ఆర్మీ అధికారులు తెలిపారు.

## సిమ్లాలో మసీదు వద్ద భారీ నిరసన..

### అక్రమంగా నిర్మించిన దానిని కూల్చివేయాలని డిమాండ్




సిమ్లా, సెప్టెంబర్ 5 : ఒక మసీదు వద్దకు జనం పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. భారీగా నిరసన చేపట్టారు. అక్రమంగా నిర్మించిన ఆ మసీదును కూల్చివేయాలని డిమాండ్ చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం స్థానికులు, బీజేపీ కార్యాకర్తలు, హిందూ సంఘాల సభ్యులు సంజౌలి మసీదు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఆ మసీదు వద్ద బైఠాయించి ఆందోళనకు దిగారు. అక్రమంగా నిర్మించిన దానిని కూల్చివేయాలని డిమాండ్ చేశారు. నాలుగంతస్తుల మసీదును పదేళ్ల కిందట చట్టవ్యతిరేకంగా నిర్మించినట్లు స్థానికులు ఆరోపించారు. అక్రమ నిర్మాణం అయినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాగా, హిమాచల్ ప్రదేశ్‌లో ముస్లింల సంఖ్య పెరుగుతోందని మరి కొందరు ఆరోపించారు. ఇక్కడి హిందువులపై ముస్లింలు దాడులు చేస్తున్నారని విమర్శించారు. ఇతర రాష్ట్రాల నుంచి హిమాచల్ ప్రదేశ్‌కు వచ్చే వ్యక్తుల గురించి సరైన ధృవీకరణ ఉండాలని అన్నారు. ముస్లింల సంఖ్య పెరుగడంపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఆ రాష్ట్ర మంత్రి అనిరుధ్ సింగ్ కూడా అసెంబ్లీలో ఇలాంటి డిమాండ్లు చేశారు.

మరోవైపు ఆగస్టు 30న మాల్యానా ప్రాంతంలో ఒక వ్యాపారిపై దాడి జరిగింది. దీంతో ఈ ప్రాంతంలోని మసీదును కూల్చివేయాలని స్థానికులు ఆదివారం డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సిమ్లాలో గురువారం సనాతనీయుల సమావేశానికి దేవ్ భూమి శత్రియా సంఘటన్ అధ్యక్షుడు రుమిత్ సింగ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తన పిలుపునకు స్పందించారని, సనాతన ఐక్యతను చాటారని ఆయన అన్నారు.

## వరద బాధితుల కోసం తెలుగు ఫిలిం ఛాంబర్ భారీ విరాళం..



హైదరాబాద్, సెప్టెంబర్ 5 : భారీ వర్షాలకు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలు ( ంజూఈశ్రీనీనీటబ )వరద ముంపుతో సతమతమవుతున్నాయని తెలిసిందే. తెలంగాణలో ఖమ్మం, ఏపీలో విజయవాడతోపాటు పలు జిల్లాల్లో వరద ముంపుతో చాలా మంది నిరాశ్రయులయ్యారు. సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులకు అండగా నిలిచేందుకు ఇప్పటికే టాలీవుడ్ సినీ ప్రముఖులు ముందుకొచ్చి.. భారీ మొత్తంలో విరాళాలు ప్రకటించారు.

తాజాగా వరద బాధితులకు మా వంతుగా మేము కూడా అండగా నిలుస్తామని తెలుగు సినీ పరిశ్రమ ముందుకొచ్చింది. ఫిలిం చాంబర్ (ంవశ్రీబీణబీ ఈతిశ్రీఎ అప్ట్రజీఎఎవతీ) తరపున ఏపీకి రూ.25 లక్షలు, తెలంగాణకు రూ.25 లక్షలు, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ తరపున ఏపీకి రూ.10 లక్షలు, తెలంగాణకు రూ.10 లక్షలు, ఫెడరేషన్ తరపున రూ.5 లక్షలు విరాళంగా ఇస్తున్నట్టు ఫిల్మ్ చాంబర్ గౌరవ కార్యదర్శి దామోదర్ ప్రసాద్ తెలిపారు.

రెండు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్స్‌కు సంబంధించిన అకౌంట్ నంబర్స్, ఛాంబర్ నుంచి మరో అకౌంట్ నంబర్ ఇస్తున్నాం. సహాయం చేయాలనుకునేవారు ఈ ఖాతాలకు డబ్బులు పంపించవచ్చని తెలిపారు.

# ప్రతిపక్షాల రాజకీయ విమర్శలకు ఇది సమయం కాదు

- ప్రభుత్వం,ప్రతిపక్షం మొదట ప్రజలను ఫేస్ జోన్ లోకి తేవాలి
-చంద్రబాబు ను బిఆర్ఎస్ ఎప్పుడు మెచ్చుకుంటుందో ఎప్పుడు చంద్రబాబును ఎప్పుడు తిడతాదో తెలియదు
-కాంగ్రెస్ వాస్తవాలకు దగ్గరగా ఉంటుందన్నారు
-కాంగ్రెస్ శ్రద్ధగా పని చేస్తుంది తప్ప ప్రచారంకు ప్రియరిటీ ఇవ్వదు
-పవార్ పోయిన ఆ మైకం నుంచి హరీష్ రావు బయటకు రావడం లేదు
- ప్రతిపక్షం ఎలా ఉండాలి అనేది కాంగ్రెస్ పక్షాన నేను ట్రైనింగ్ ఇస్తా రమ్మనండి
-పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్ సెప్టెంబర్ 5(ఎక్స్ ప్రెస్ న్యూస్ );ప్రతిపక్షాల రాజకీయ విమర్శలకు ఇది సమయం కాదని ప్రభుత్వం,ప్రతిపక్షం మొదట ప్రజలను ఫేస్ జోన్ లోకి తేవాలనిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బుదవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వం మీద బురద జల్లేందుకు చంద్రబాబు ను బిఆర్ఎస్ మెచ్చుకుంటుందని,చంద్రబాబును ఎప్పుడు మోచుకుంటారో.. తిడతారో తెలియదని ఎద్దేవా చేసారు. ప్రతిపక్ష నాయకుడిగా.. మాజీ సీఎం కేసిఆర్ ఇంట్లో ఉండి నడిపిస్తున్నారు.. విమర్శలు చేయం.అది ఆయన ఇష్టమన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కి చాలా వ్యత్యాసం ఉందని,కాంగ్రెస్ వాస్తవాలకు దగ్గరగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ శ్రద్ధగా పని చేస్తుంది.. కానీ ప్రచారంకు ప్రియరిటీ ఇవ్వదు. బిఆర్ఎస్ 90శాతం పబ్లిసిటీ చేసి.. 10శాతం పని చేస్తారన్నారు.ప్రభుత్వం ప్రజలను కాపాడేందుకు వంద శాతం ప్రియరిటి ఇస్తుంది.ఐదు రోజుల నుంచి వర్షాలు తెలంగాణ ఆంధ్రలో కురుస్తున్నాయి.ప్రతిపక్ష నేతలు ఖమ్మం లో పర్యటించిన నేతలు సూచనలు ప్రభుత్వానికి చేయండని కోరారు.పవార్ పోయిన ఆ మైకం నుంచి హరీష్ రావు బయటకు రావడం లేదు.ప్రతిపక్షం ఎలా ఉండాలి అనేది కాంగ్రెస్ పక్షాన నేను ట్రైనింగ్ ఇస్తాను.. పెద్ద మొత్తంలో వర్షాలు రావడంతో చెరువులు,వాగులు అలగులు పడుతున్నాయి. జంట నగరాల్లో కూడా ఎప్పుడు వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి... ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షం కారణంగా హైదరాబాద్ లో ట్రాఫిక్ ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఖమ్మం జిల్లాలో ఇండ్లు మునిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సిఎం భట్టి,తుమ్మల, పొంగులేటి మూడి రోజులుగా వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. సహాయక చర్యలు అందిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం లో స్వయానా వరద ప్రాంతాల్లో పర్యటించారు. మహబూబాబాద్ లో కూడా మంత్రి సీతక్క.. అక్కడే ఉన్నారు సీఎం కూడా పర్యటించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువుల పరిస్తితి మీద మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షిస్తున్నారు.. సూర్యాపేట,హుజూర్ నగర్ లో పర్యటిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటూనే.. అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నారు.ఇప్పటికే 7 వేల కోట్ల నష్టం జరిగింది తక్షణ సాయం కోసం కేంద్రం 2వేల కోట్లు విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి,ప్రధానికి లేఖ రాశారన్నారు.

# విపత్తుపై ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు స్పందించడం లేదు

-ఏపీ నుంచి 25 మంది ఎంపీలు కేంద్రానికి మద్దతు తెలుపుతుంటే ఏపీ ప్రజల ఇబ్బందులు కనిపించడం లేదా
-ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
-విజయవాడలో సింగ్‌నగర్ కాలనీలో వరద బాధితుల పరామర్శ

అమరావతి సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఏపీలో తలెత్తిన విపత్తుపై ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు స్పందించడం లేదని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. బుధవారం విజయవాడలో వరద ముంపునకు గురైన సింగ్‌నగర్ కాలనీ బాధితులను పరామర్శించారు. అనంతరం ప్రకాశం బ్యారేజీని సందర్శించారు.దేశంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు కారణమైన ఏపీ కష్టాల్లో ఉంటే ఆదుకోరా అని నిలదీశారు. సుమారు 5 లక్షల మంది వరద ప్రభావానికి లోనయ్యారని, లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగిందని అన్నారు. ఘోర విపత్తు జరిగితే ఎందుకు స్పందించడం లేదని పేర్కొన్నారు. ఏపీ నుంచి 25 మంది ఎంపీలు కేంద్రానికి మద్దతు తెలుపుతుంటే ఏపీ ప్రజల ఇబ్బందులు ఎందుకు కనిపించడం లేదో తెలియజేయాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల నుంచి ఏపీ ఎంపీలు (ఓఖబ) బీజేపీ పార్టీకి బానిసలుగా భుజాన ఎత్తుకుని తిరుగుతున్నారని, అందుకు బహుమానంగా మోదీ రాష్ట్రానికి వెన్నుపోటు పొడుస్తున్నారని ఆరోపించారు.ప్రతి అంశాల్లోనూ చిన్నచూపు చూస్తున్నారని, ఏపీ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని, వర్షంతో నష్టపోయిన బాధితులకు ఒక్కొక్కరికీ రూ. లక్షా, ప్రాణాలు కోల్పోయిన వారికి రూ. 5లక్షలు ఇవ్వాలని, పంట నష్టం కింద రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి విపత్తు మళ్లీ రాకుండా చంద్రబాబు గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. బుడమేరు పరివాహక ప్రాంతంలో ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, వైఎస్ జగన్ బుడమేరును పట్టించుకోక పోవడం వల్లే విజయవాడ ముంపునకు గురయిందని ఆరోపించారు.

# విత్తన గణపతులను పంపిణీ చేసిన మాజీ ఎంపీ సంతోష్ కుమార్



హైదరాబాద్, సెప్టెంబర్ 5 : ఎర్రవల్లి నివాసంలో విత్తన గణపతులను జోగినపల్లి సంతోష్ కుమార్ పంపిణీ చేశారు. స్వచ్ఛమైన మట్టి, కొబ్బరి నాచుతో వినాయక ప్రతిమలను తయారు చేశారు. ఈసారి గణేష్ ప్రతిమల తయారీకి ఉపయోగించిన మట్టిలో వివిధ రకాల విత్తనాలను పొందుపరిచారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ? పచ్చదనం పెంపు, బాధ్యతతో కూడిన పర్యావరణ కార్యక్రమాలు నిత్య జీవితంలో భాగం కావాలని సూచించారు. విత్తన గణపతులను కొలవటం ద్వారా పచ్చదనం పెంపుతో పాటు బహుళ ప్రయోజనాలు కలుగుతాయన్నారు.

హరిత తెలంగాణ సాధనలో చింత, వేప చెట్లను విరివిగా పెంచాలన్న తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయం మేరకు ఆ విత్తనాలతో కూడిన మట్టి గణేషులను తయారు చేసి పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే పెద్ద సంఖ్యలో ఔషధ మొక్కల అవసరాన్ని గుర్తించి, వాటి విత్తనాలతో కూడా విత్తన గణపతుల తయారీ, పంపిణీ కొనసాగుతుందని సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

పర్యావరణ నష్టాన్ని తగ్గించాలనే ఉద్దేశంతోనే విత్తన గణపతుల పంపిణీకి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ముందుకు వచ్చిందని తెలిపారు. ప్రతీ యేటా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తామని, ప్రజలు- భక్తులు వీలైనంత వరకు మట్టి ప్రతిమలను కొలిచేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. తద్వారా వాటి తయారీదారులకు ఉపాధి, పర్యావరణహితం అనే రెండు లక్ష్యాలు నెరవేరుతాయని ఎంపీ తెలిపారు. పచ్చదనం పెంపుతో పాటు, పర్యావరణ రక్షణకు వీలైనన్ని చర్యలు తీసుకోవటంలో ప్రతి ఒక్కరూ తగిన అవగాహనతో వ్యవహరించాలని కోరారు.

# ఏపీ రాజధాని అమరావతిపై తప్పుడు ప్రచారం

-రాజకీయ ముసుగులో దౌర్జన్యం..
-సమాజహితం కోసం పనిచేయని పార్టీకి రాష్ట్రంలో ఉండే అర్హత లేదు
-తప్పుడు ప్రచారం చేసే వైసీపీ నాయకులను సంఘ బహిష్కరణ
-రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపు

అమరావతి సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : ఏపీ రాజధాని అమరావతిపై తప్పుడు ప్రచారం చేసే వైసీపీ నాయకులను సంఘ బహిష్కరణ చేయాలని సీఎం చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం విజయవాడలో వరద ప్రభావ ప్రాంతాల్లో పర్యటించి ప్రభుత్వం చేపడుతున్న, చేపట్టబోయే సహాయ కార్యక్రమాలను వివరిస్తూ అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని తీవ్రంగా హెచ్చరించారు.భారీ వర్షాలు, బుడమేరు వాగుకు గండ్లు పడడంతో విజయవాడకు వరద ముంచెత్తిందని పేర్కొన్నారు. తన ఇంటిని కాపాడుకోవడానికి కరకట్ట నిర్మించారని వైసీపీ చేసిన ఆరోపణలపై మండిపడ్డారు. విపత్తు సమయంలో బాధితులకు అండగా నిలబడాల్సింది పోయి వారిలో ఆత్మస్థైర్యం కోల్పోయేలా మాట్లాడడం రాక్షసత్వానికి నిదర్శనమని అన్నారు. మళ్లీ వర్షాలు వచ్చి బుడమేరుకు మళ్లీ వరద వచ్చే అవకాశముండడంతో తామంతా భయపడుతున్న సమయంలో దుర్మార్గంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. అమరావతి ఎడారి అంటూ వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకులను సంఘ బహిష్కరణ చేయాలన్నారు.

రాజకీయ ముసుగులో దౌర్జన్యం..

సమాజహితం కోసం పనిచేయని పార్టీకి రాష్ట్రంలో ఉండే అర్హత లేదన్నారు. సినిమా యాక్టర్లు, పారిశ్రామిక వేత్తలు, సామాన్యులంతా వచ్చి సహాయం, సహకారాలు అందిస్తుంటే రాజకీయ ముసుగులో నేరస్తుల మాదిరిగా దౌర్జన్యం చేస్తున్నారని వైసీపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అరాచకాలు కొనసాగవని, అలాంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బురద చల్లే కార్యక్రమాలను మానుకోవాలని సూచించారు.సంక్షోభ సమయంలో అనవసర రాజకీయాలు చేయవద్దని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కష్టాల్లో ఉన్న బాధితులకు అండగా నిలువకుండా రాక్షసంగా వ్యవహరించవద్దని అన్నారు. అమరావతిపై తప్పుగా మాట్లాడుతున్న వారు క్షమాపణ చెప్పేంత వరకు వదిలిపెట్టబోమని వివరించారు. ఏపీలో వరద సహాయ చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని, అధికారుల నిరంతర సహాయ చర్యల వల్ల బాధితులకు సహాయం అందుతుందని రేపటికల్లా ఇంకా మెరుగవుతుందని పేర్కొన్నారు.

# వరద బాదితులకు పవన్ కళ్యాణ్ భారీ విరాళం

-ఏపీలోని 400 గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణకు లక్ష రూపాయల చొప్పున రూ. 4 కోట్లు
-తెలంగాణకు రూ. కోటి , ఏపీకి రూ. కోటి

అమరావతి సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఉమ్మడి తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాల కారణంగా నష్టపోయిన బాధితులకు ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవన్ కళ్యాణ్ ) భారీ విరాళాన్ని ప్రకటించారు. తెలంగాణకు రూ. కోటిని సీఎంకు స్వయాన అందజేస్తానని తెలిపారు. విజయవాడలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏపీలోని 400 గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణకు తనవంతుగా లక్ష రూపాయల చొప్పున రూ. 4 కోట్లు, ఏపీకి రూ. కోటి అందజేస్తానని ప్రకటించారు. పంచాయతీ రాజ్ ఉద్యోగులు, ఇంజినీర్లు విరాళం ప్రకటించడం పట్ల అభినందించారు. 2014-19లో వచ్చిన హుదూహుద్ తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన బాధితులకు రూ. 50 లక్షలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఏపీలో వరదల వల్ల 29 మంది ప్రాణాలు కోల్పోయ్యారని, ఇద్దరు గల్లంతయ్యారని, 200 పశువులు , వేల సంఖ్యలో కోళ్లు చనిపోయాయని తెలిపారు. 131 కేంద్రాల్లో పశువులకు చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షా 69 వేల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని తెలిపారు. 233 కిలోమీటర్ల పంచాయతీ రోడ్లు దెబ్బతిన్నాయని అన్నారు. వరద ఉధృతి తగ్గిన తరువాత రోడ్లు, కల్వర్టు బాగు చేస్తామన్నారు.

# కోలుకుంటున్న బెజవాడ ...

-ఇళ్లల్లోంచి తగ్గుముఖం పట్టిన నీళ్లు
-వీధుల్లోకి కదిలిన జనం
-కరెంటు కోసం ఎదురుచూపులు
-ఎవరు బతికారు.. ఎవరు లేరు..
-ఆరా తీస్తున్న అధికారులు
-పారిశుధ్య పనుల్లో 10వేల మంది నిమగ్నం
-ఇంటింటికీ భోజనం సరఫరాలో బిజీబిజీ

అమరావతి, సెప్టెంబర్ 5 :నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు మరోసారి పర్యటించారు. ఎనికేపాడు వద్ద ఏలూరు కాలువ దాటి బుడమేరు ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. బల్లకట్టుపై వెళ్లి ముంపు ప్రాంతాల్లో సీఎం పర్యటించారు. గండ్లు పడిన ప్రాంతాల్లో



పనులపై అధికారులతో ఆయన చర్చించారు. దెబ్బతిన్న పంటల వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

విజయవాడ నగరం వర్షం కురుస్తోందంటేనే చిగురుటాకులా వణికి పోతోంది. గత నాలుగు రోజులుగా విజయవాడలోని ప్రజానీకం ఇంకా వరద నీటిలోనే కాలం గడుపుతోంది. ఇప్పుడిప్పుడు పరిస్థితులు కాస్త కుదురుకుంటున్నా కూడా ఇంకా తెలియని ఆందోళన జనాల్లో వ్యక్తమవుతోంది. విజయవాడ నగరం ఎన్నడూ లేనంత సంక్షోభానికి గురైంది. చివరకు సీఎంతో సహా మంత్రులు, అధికార యంత్రాంగమంతా నిద్రాహారాలు మాని పరిస్థితులు అదుపులోకి వచ్చే వరకూ శ్రమించాయి. ప్రజలకు ఆహారం, నీళ్లు, పాలు అందిస్తూ వారు కూడా వరద నీటిలోనే కాలం వెళ్లదీశారు.విజయవాడ నగరంలో వరద తగ్గిన ప్రాంతాల్లో పారిశుధ్య పనులను మంత్రులు పొంగూరు నారాయణ, సవిత పరిశీలించారు. 54 వ డివిజన్‌లో చెత్త తొలగింపు, ఫైర్ ఇంజన్‌లతో క్లీనింగ్ చేస్తున్న ప్రాంతాలను మంత్రులు పరిశీలించారు. వరద బాధితుల ఇళ్లకు వెళ్లి బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వించిపేటలో ఫైర్ ఇంజిన్ ద్వారా పాఠశాలను కొంతమేర మంత్రి నారాయణ శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విజయవాడలో గతంలో ఎప్పుడూ లేనంత వరదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. వరద ప్రాంతాల్లో మొదటి రోజు ప్రజలను రక్షించేందుకు వెళ్లిన బోట్లు, ట్రాక్టర్లు కూడా బోల్తా పడ్డాయన్నారు. వరద బాధితులందరికీ సరిపడా ఆహారం, తాగునీరు, పాలు, బిస్కట్లు, పండ్లు అందించేలా సీఎం చంద్రబాబు అన్ని చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇప్పటి వరకూ 80 శాతం వరద తగ్గిందని పేర్కొన్నారు.

వరద బాధితులకు రేపటి నుంచి నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నారాయణ తెలిపారు. పారిశుధ్యం పనులు శరవేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. మొత్తం 10 వేల మంది పారిశుధ్య కార్మికులు చెత్త తొలగింపు, బ్లీచింగ్ చల్లే పనుల్లో నిమగ్నమై ఉన్నారని వెల్లడించారు. అత్యాధునిక యంత్రాలు ఉపయోగించి చెత్తను త్వరితగతిన తొలగించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. కేవలం బుధవారం బాధితులకు 26 లక్షల వాటర్ బాటిల్స్,10 లక్షల బిస్కట్ ప్యాకెట్లు, 8 లక్షల పాల ప్యాకెట్లు సరఫరా చేశామని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు.

బుడమేరు వరదల్లో నలుగురిని ప్రాణాలతో కాపాడిన వ్యక్తం అదే వరదలో కొట్టుకుపోయాడు. మృతి చెందాడు. ఈ హృదయవిదారక ఘటన విజయవాడలో చోటు చేసుకుంది. విజయవాడ సింగ్ నగర్ కు చెందిన చంద్రశేఖర్(32) డెయిరీ ఫాంలో పనిచేస్తున్నాడు. అతడి భార్య 8 నెలల గర్భిణీ. బుడమేరు పొంగటంతో తనతో పనిచేస్తున్న తన ఇద్దరు సోదరులు, మరో ఇద్దరిని షెడ్డు పైకప్పు మీదకు ఎక్కించి, తాళ్లతో కట్టేసిన ఆవులనూ వదిలేశాడు. తిరిగి తాను షెడ్డు పైకి ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా కాలు జారి వరదలో కొట్టుకుపోయాడు. ఈ వరద నీటిలో ప్రాణాలు వదిలాడు

# హెటిరో అధినేత రూ.కోటి విరాళం.. మందులు కూడా వితరణ



ఖమ్మం, సెప్టెంబర్ 5 : తెలంగాణ వరద బాధితుల సహాయ నిధికి బీఆర్ఎస్ ఎంపీ, హెటిరో అధినేత బండి పార్థసారథి రెడ్డి కోటి రూపాయల విరాళం ప్రకటించారు. ఈ మేరకు ఖమ్మం కలెక్టర్‌కు చెక్కు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత.. మునుపెన్నడూ లేనంతగా వరదలు వచ్చాయని, బాధితులను ఆదుకోవడానికి తమ వంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. ఖమ్మంలోనే వారం రోజులపాటు ఉంటూ సింధు ఆస్పత్రి వైద్యులు సేవలు అందిస్తున్నారని, లక్షలాది రూపాయల మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు హైదరాబాద్ వాసుల మృతి

హైదరాబాద్ సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు హైదరాబాద్ వాసులు మరణించారు. టెక్సాస్ రాష్ట్రంలోని అన్నాలోని రోడ్డు నంబర్ 75లో శుక్రవారం వరుసగా 5 వాహనాలు ఒకదానికొకటి అతి వేగంతో ఢీకొన్నాయి.

ఈ ప్రమాదంలో నలుగురు భారతీయులు దుర్మరణం చెందారు.మృతులను హైదరాబాద్‌కు చెందిన ఓరంపాటి ఆర్యన్ రఘునాథ్, ఫారూక్ షేక్, పాలచర్ల లోకేశ్, తమిళనాడుకు చెందిన దర్శిని వాసుదేవన్‌గా గుర్తించామని అక్కడి అధికారులు వెల్లడించారు. కాల్‌పూలింగ్ ద్వారా ఈ నలుగురు బెన్‌టోన్‌విల్లె ప్రాంతానికి వెళ్లేందుకు ఒకే వాహనంలో ఎక్కారని తెలిపారు. వీరు ప్రయాణిస్తున్న వాహనానికి మంటలు అంటుకోవడంతో బయటకు రాలేకపోయినట్లు తెలుస్తోంది.

# ఉపాధ్యాయ వృత్తి పరమ పవిత్రం - ప్రముఖ వక్తల సందేశాలు



హైదరాబాద్, సెప్టెంబర్ 5 :లీడ్ ఇండియా నేషనల్ క్లబ్-కరీంనగర్, వాగేశ్వర్ డిగ్రీ పీజీ కళాశాల లియో క్లబ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ ఆర్ ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, వాగేశ్వరీ కళాశాల చైర్మన్ బి వి ఆర్ గోపాల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రత్న గోపాల్ రెడ్డిలతో పాటు సీనియర్ విశ్రాంత అధ్యాపకులు సింగమ రాజు హాజరై మాట్లాడుతూ సమాజానికి వన్నెతెచ్చే ఉత్తమమైన ఉపాధ్యాయ వృత్తిలో సేవలు అందించడం గొప్ప అదృష్టంగా గొప్ప విషయంగా వాగేశ్వరి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులను, రిటైర్డ్ అధ్యాపకులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పత్తి వెంకట్ రెడ్డి గారు సతీష్ గౌడ్ గారు లింగమూర్తి గారు వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ రమణ గారు సిహెచ్ చైతన్య గారు పి ప్రసాద్ గారు మరియు అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

-ఏపీని వెంటాడుతున్న వాన గండం
- ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ

అమరావతి సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : ఇప్పటికే భారీ వర్షాలతో అతలకుతలమైన విజయవాడ పట్టణం మరో అల్పపీడనం వణికిస్తోంది. నాలుగురోజులుగా నీటిలోనే ఉన్న అనేక కాలనీవాసులు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సమయంలో వాతావరణశాఖ హెచ్చరికలు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. వాతావరణశాఖ ఆంధ్రప్రదేశ్ కు మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. రుతుపవనాలు చురుకుగా ఉండడం వల్ల పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడుతుందని, దీని కారణంగా నాలుగురోజుల్లో ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతాయని వెల్లడించింది. ఎన్టీఆర్, పల్నాడు, ఏలూరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అల్లూరి అనకాపల్లి, విశాఖ , కాకినాడ, కోనసీమ, గోదావరి, కృష్ణా జిల్లాల్లో రెండు రోజుల పాటు మోస్తారు వర్షాలు పడుతాయని తెలిపింది.

# భారీ వర్షాలు, వరదలతో ప్రాణనష్టం జరగడం దురదృష్టకరం

- ప్రాణ, ఆస్తినష్టంపై ఎప్పటికప్పుడు కేంద్రానికి వివరిస్తున్నాము
- బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );రాష్ట్రంలో గత మూడు, నాలుగు రోజులుగా నుంచి భారీ వర్షాల కారణంగా ఖమ్మం, హైదరాబాద్ తో పాటు, మహబూబాబాద్, మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలతో పలు ప్రాంతాల్లో ప్రాణనష్టం జరగడం దురదృష్టకరమని బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం అసంబ్లి మీడియా పాయింట్ వద్ద మీడియా తో మాట్లాడుతూ తెలంగాణలో భారీ వర్షాలతో చాలా చోట్ల ఆస్తి నష్టం, పంట నష్టం జరిగింది, వరద ఉధృతికి రోడ్లు, రైల్వే లైన్లు దెబ్బతిన్నాయని,రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలకు జరిగిన ప్రాణ, ఆస్తినష్టంపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని కేంద్రానికి వివరిస్తున్నామన్నారు.స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ గారు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారు రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి వివరాలు తెలుసుకుని, అవసరమైన విధంగా రాష్ట్రానికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించారు. సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా బిజెపి నాయకులు, శ్రేణులు కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే నష్టం అంచనాల నివేదిక ఆధారంగా కేంద్రం తగు సాయం అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో రెండు కేంద్ర బృందాలు ఏరియల్ సర్వే చేసి కేంద్రానికి నివేదిక అందిస్తాయన్నారు. రాష్ట్ర బిజెపి ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తారని తెలిపారు.

# కొనసాగుతున్న ప్రకాశం బ్యారేజ్ గేట్ల మరమత్తులు...

అమరావతి, సెప్టెంబర్ 5 :కృష్ణా నది ఉధృతి తగ్గటంతో.. ప్రకాశం బ్యారేజీలో దెబ్బతిన్న గేట్లకు అధికారులు గురువారం మరమ్మతులు చేపట్టారు. నిపుణుల పర్యవేక్షణలో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. ప్రకాశం బ్యారేజీ 67, 69 నెంబర్ గేట్లకు రిపేరు పనులు సాగుతున్నాయి. బ్యారేజ్ 69వ గేటు వద్ద పడవ ఢీకొని కౌంటర్ వెయిట్ దెబ్బతిన్న విషయం తెలిసిందే. నిపుణులు కన్నయ్యానాయుడు పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి. చీఫ్ ఇంజినీర్ తోట రత్నకుమార్ ఈ పనులు పర్యవేక్షిస్తున్నారు. సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్, డ్యామ్ సేఫ్టీ చీఫ్ ఇంజినీర్ రత్నకుమార్ ఉన్నారు. ఇరిగేషన్ శాఖ అడ్వయిజర్ కె.వి.కృష్ణా రావు కూడా మరమ్మతు పనులు పర్యవేక్షిస్తున్నారు. విజయవాడ సీతానగరం పీడబ్ల్యూ వర్క్‌షాప్ రిటైర్డ్ ఇంజినీర్ కె.వి.కృష్ణా రావు పర్యవేక్షణలో పనులు సాగుతున్నాయి. సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఈఈ ఇంజినీర్ విజయ సారథి మరమ్మతు పనులను పర్యవేక్షిస్తున్నారు.

అనూహ్యంగా .. రెండు రోజు కిందట కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న వరద ఉధృతికి కొట్టుకొచ్చిన నాలుగు బోట్ల కారణంగా ప్రకాశం బ్యారేజీ గేట్లకు అనుబంధంగా ఉండే కౌంటర్ వెయింట్లు దెబ్బతిన్నాయి. 64వ నంబరు గేటు వద్ద ఉండే వెయిట్ దెబ్బతింది.. పూర్తిగా మధ్యకు విరిగిపోయింది. కాంక్రీట్ సిమెంట్ దిమ్మకు లోపల ఉండే ఇనుప చువ్వలు బయటకు వచ్చేశాయి. ఈనెల 2న కృష్ణా నదికి రికార్డు స్థాయిలో వరద పోటెత్తిన విషయం తెలసిందే. ఎగువన భవానీపురం, గొల్లపూడి, ఇబ్రహీపట్నం ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లి బోట్లకు లంగరేశారు. వరద ఉధృతికి వీటిలో 4 బోట్లు కొట్టుకొచ్చాయి. ఇందులో ఒక బోటు 69వ గేటు వద్ద ఉన్న కౌంటర్ వెయిట్‌ను ఢీ కొట్టడంతో విరిగిపోయి ఇరుక్కుపోయింది. ఈ బోటును ఢీ కొని మరో రెండు బోట్లు ఆగిపోయాయి. మరో బోటు 64వ నంబరు ఖానా వద్ద కౌంటర్ వెయిట్‌ను ఢీ కొట్టడంతో స్వల్పంగా దెబ్బతింది. ఈ బోటూ ఇక్కడ ఇరుక్కుపోయింది.విషయం తెలిసిన ప్రభుత్వం జలవనరుల శాఖ సలహాదారు, గేట్ల నిపుణుడు కన్నయ్యానాయుడి పిలుపించగా.. అదే రోజు రాత్రి ఆయన హుటాహుటిన బ్యారేజీ వద్దకు చేరుకుని విరిగిన గేట్లను పరిశీలించారు. ఈ రెండు చోట్ల గేట్లకు నష్టంలేదని కూడా నిర్ధారించారు. గేట్లు విరిగి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం సాయంత్రానికి ప్రకాశం బ్యారేజీ వద్దకు వచ్చారు. బ్యారేజీకి ఈ వైపు నుంచి ఆ వైపు మొత్తం నడుచుకుంటూ వెళ్లి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లోను పరిశీలించారు.




14 సెప్టెంబర్, 2024 శనివారం, ఉ. 10.30 ని.లకు
వేదిక: రంగినేని ట్రస్టు, కరీంనగర్ రోడ్, సిరిసిల్ల

సభాధ్యక్షులు
శ్రీ రంగినేని మోహన్ రావు
అధ్యక్షులు, రంగినేని ఎల్లమ్మ పురస్కార కమిటి
రేగులపాటి లక్ష్మి పిల్లల పండుగ

ముఖ్య అతిథి
ఆచార్య సి. మృణాళిని
కన్వీనర్, సాహిత్య అకాడమి తెలుగు సలహా మండలి

విశిష్ట అతిథి
శ్రీ అల్లం రాజయ్య
ప్రసిద్ధ కథా రచయిత

వక్త
ఆచార్య సి. కాశీం
తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్

కథా సంకలనం ప్రస్తావన
డా. నలిమెల భాస్కర్
శ్రీ జూకంటి జగన్నాథం
సంపాదకుల పక్షాన

వందన సమర్పణ
శ్రీ రంగినేని నవీన్ కుమార్
అధ్యక్షులు, రంగినేని ట్రస్ట్, సిరిసిల్ల

ఆహ్వానించువారు
ప్రకాశకులు, రంగినేని చారిటబుల్ ట్రస్ట్
ఫోన్: 92906 87853, 98490 12459

రంగినేని సుజాతా మోహన్ రావు
ఎడ్యుకేషనల్ & చారిటబుల్ ట్రస్ట్, సిరిసిల్ల

కరీంనగర్ కథలు

సంపాదకవర్గం
జూకంటి జగన్నాథం । డా. నలిమెల భాస్కర్
పెద్దింటి అశోక్ కుమార్ । డా. పత్తిపాక మోహన్
మద్దికుంట లక్ష్మణ్ । గరిపెల్లి అశోక్

పుస్తక పరిచయ సభ

# పారా బ్యాడ్మింటన్ బృందానికి సన్మానం... అసాధారణ పనితీరు కనబరిచిన అథ్లెట్లకు డాక్టర్ మాన్ సుఖ్ మాండవీయ ప్రశంసలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :భారత్‌కు తిరిగి వచ్చిన పారా బ్యాడ్మింటన్ క్రీడాకారులను ఢిల్లీలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మాన్ సుఖ్ మాండవీయ సన్మానించారు. పారా బ్యాడ్మింటన్‌లో భారత్ అత్యుత్తమ ప్రదర్శనను ప్రస్తుతం జరుగుతోన్న పారిస్ పారా ఒలింపిక్స్‌లో కనబరిచింది. ఈ పోటీల్లో బాడ్మింటన్‌లో 5 పతకాలు (1 స్వర్ణం, 2 రజతాలు, 2 కాంస్యాలు) భారత్ గెలుచుకుంది.

ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ మాండవీయ అథ్లెట్ల విజయం చాలా గర్వం కలిగిస్తోందని అన్నారు. 'మీరు మీ అద్భుతమైన ప్రదర్శనతో యావత్ దేశం గర్వపడేలా చేశారు. మీ అంకితభావం, స్ఫూర్తి భారత క్రీడలకు కొత్త మైలురాళ్లను నెలకొల్పాయి' అని అన్నారు.

పతకాలు కొద్దిలో చేజార్చుకున్న అథ్లెట్ల ప్రోత్సహిస్తూ మాట్లాడారు. "మనం పతకాలు పొందలేదు, మనం అమూల్యమైన అనుభవాన్ని సాధించాం" అని అన్నారు.

భవిష్యత్ పారాలింపిక్స్‌లో దేశ పతకాల సంఖ్య మరింత పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ విజేతలుగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాల్లో దేశ పురోగతిని గురించి ప్రస్తావిస్తూ.. గత దశాబ్దంలో ఒలింపిక్స్, పారాలింపిక్స్ రెండింటిలోనూ భారత్ మెరుగైన పనితీరును ఆయన ప్రధానంగా పేర్కొన్నారు. "గత పదేళ్లుగా మన పనితీరును నిరంతరం మెరుగుపరుచుకున్నామని, ప్రపంచ వేదికపై మన సత్తాను నిరూపించుకున్నాం" అని అన్నారు.

పారా అథ్లెట్లకు మెరుగైన సౌకర్యాలు, శిక్షణ, అత్యున్నత స్థాయిలో రాణించేందుకు అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. నిరంతరం మద్దతు ఉంటుందని, భవిష్యత్తులో జరిగే పోటీల్లో మరింత ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆయన వారిని ప్రోత్సహించారు.

నితేష్ కుమార్ (స్వర్ణం), సుహాస్ ఎల్‌వై (రజతం), తులసీమతి మురుగేశన్ (రజతం), నిత్య శ్రీ (కాంస్యం), మనీషా రామదాస్ (కాంస్యం) పతకాలు సాధించారు.

టోక్యో పారాలింపిక్స్‌లో గతంలో సాధించిన 19 పతకాల సంఖ్యను అధిగమించి సెప్టెంబర్ 03కి భారత్ మొత్తం 20 పతకాలు సాధించింది. పారిస్ పారాలింపిక్స్‌లో పాల్గొన్న 13 మంది పారా షట్లర్ల కోసం భారత ప్రభుత్వం మొత్తం 19 విదేశీ పర్యటనలను నిర్వహించింది.

# వృద్ధిని గమనించడం, జీవితాలలో మార్పును తేవడం .. ఇదే 'మిషన్ పోషణ్ 2.0' ధ్యేయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :అప్పుడే పుట్టిన పసికందులు మొదలుకొని ఆరేళ్ల వయస్సు గల చిన్నారుల ఆరోగ్యానికి, అభ్యున్నతికి పూచీ పడే దిశలో వేస్తున్న ఒక ముఖ్యమైన ముందంజలో భాగంగా, 'మిషన్ పోషణ్ 2.0' తన నెలవారీ వృద్ధి పరిశీలన కార్యక్రమం "పోషణ్ ట్రాకర్" ద్వారా లక్షల కొద్దీ బాలల ఎదుగుదలను పర్యవేక్షించడంలో ప్రశంసనీయమైన పురోగతిని సాధించింది. ఇదే అంశం (పోషణ్ ట్రాకర్) ఈ సంవత్సరం 'రాష్ట్రీయ పోషణ్ మాహ్ 2024'కు ఇతివృత్తంగా కూడా ఉంది. ఎదుగుదల సంబంధిత సమస్యలను పోషణ్ ట్రాకర్ కార్యక్రమం గుర్తించి, వాటిని పరిష్కరించడంలో సఫలమైంది. నిర్దిష్ట కేసులలో జోక్యాలకు ఈ కార్యక్రమం బాటను పరచి, పోషణ విజ్ఞాన పరమైన ఫలితాలను మెరుగు పరచ గలిగింది.

పోషణ్ ట్రాకర్ కార్యక్రమానికి నేషనల్ అవార్డ్ ఫర్ ఇ-గవర్నెన్స్ 2024 (గోల్డ్) ను మహిళలు- బాల వికాస మంత్రిత్వ శాఖ ముంబయిలో నిన్నటి రోజు (సెప్టెంబరు 3) న అందుకొంది. ఈ పురస్కారాన్ని గవర్నమెంట్ ప్రాసెస్ రీ-ఇంజినీరింగ్, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ లకు పోషణ్ ట్రాకర్ కార్యక్రమానికి ప్రదానం చేశారు. పోషణ్ ట్రాకర్ బాలలు చక్కగా ఎదిగేటట్లు వాస్తవకాల ప్రాతిపదికన వారిపై పర్యవేక్షణ కొనసాగిస్తూ, పోషణ పరంగా వారు పుష్టిగా తయారయ్యేటట్టు చూసి, వారికి ఒక ఆరోగ్యవంతమైన భవిష్యత్తును ప్రసాదిస్తుంది.

బాలల్లో ఎదుగుదలను, వారి శారీరక అభివృద్ధిని పర్యవేక్షించడానికి ముఖ్యమైన ఉపకరణాలుగా ఉన్న, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) రూపొందించిన ఎదుగుదలకు సంబంధించిన చిత్రపటాల ను అనుసరించడం ద్వారా ఎప్పటికప్పుడు చిన్నారి ఎదిగే తీరును పరిశీలించడంలో మిషన్ పోషణ్ 2.0 సాయపడుతుంది. ఈ చిత్రపటాలు బాలుడు/ బాలిక ఎత్తు, బరువు, వయోవర్గాన్ని, లింగ భేదాలను బట్టి ఉండవలసిన ప్రమాణాలను చిత్రాల రూపాల్లో వివరిస్తాయి. ఈ చిత్రాల మాధ్యమం ఆంగన్‌వాడీ కార్యకర్తలు చిన్నారుల పోషణ స్థాయి ఏ విధంగా ఉన్నదీ, ఏవైనా లోటుపాటులు చోటుచేసుకొన్నాయేమో అంచనా వేసి వాటిని సకాలంలో చక్కదిద్దుకోవడంలో సాయపడేందుకు వీలును కల్పిస్తుంది.

పోషణ్ ట్రాకర్ ఒక ఆధునిక సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసిటి) అప్లికేషన్; ఇది ఈ ప్రక్రియలో ఒక ముఖ్యపాత్రను పోషిస్తోంది. వృద్ధి పరంగా ఏవైనా సమస్యలు తలెత్తితే వాటిని సమయానుకూలంగా పసిగట్టడంలో పోషణ్ ట్రాకర్ తోడ్పడుతుంది. ప్రతి ఒక్క ఆంగన్‌వాడీ కేంద్రం (ఎడబ్ల్యుసి) లో లభిస్తున్న గ్రోత్ మెజరింగ్ డివైసెస్ (జీఎమ్‌డి) ల సాయంతో సమాచారాన్ని పక్కాగా నమోదు చేసి క్రమం తప్పక పర్యవేక్షిస్తూ, ఈ కార్యక్రమం ఆకర్షణీయమైన ఫలితాలను సాధించింది.

ప్రస్తుతం, ఆరేళ్ల వయస్సు (0-6 సంవత్సరాలు) లోపు బాలలు 8.9 కోట్ల మందికి 'మిషన్ పోషణ్ 2.0' తన సేవలను అందిస్తున్నది. ప్రతి నెల వృద్ధిని పరిశీలించే ప్రక్రియలో భాగంగా ఒకే నెలలో 8.57 కోట్ల చిన్నారుల డేటాను పరిశీలించారు. జీవితాలలో మార్పును తీసుకురావాలని ఈ కార్యక్రమం నిర్దేశించుకొన్న నిబద్ధతకు ఇంతటి ముమ్మర స్థాయిలో వ్యాప్తి, ప్రభావాన్ని కలుగజేయడం అనేవి నిదర్శనాలుగా నిలుస్తున్నాయి.

ఆరోగ్య సమస్యలను ఆరంభ దశల్లోనే పసిగట్టడం, పోషణ విజ్ఞాన సంబంధిత అంచనాను, అభివృద్ధి పరమైన మైలురాళ్ళను పర్యవేక్షించడంపై శ్రద్ధ తీసుకొంటూ 'మిషన్ పోషణ్ 2.0' మెరుగైన ఆరోగ్య ఫలితాలను రాబట్టడం ఒక్కటే కాకుండా, సముదాయాలు తమ పిల్లల సంక్షేమ బాధ్యతను తావే తీసుకొనేటట్లు సాధికారితను కూడా కల్పిస్తున్నది. ఈ కార్యక్రమం అంతకంతకు మార్పుచేర్పులతో విస్తరిస్తూ ముందుకు సాగిపోతున్న క్రమంలో, ఇది భారతదేశంలో యువ పౌరులకు ఆరోగ్యకర, ఉజ్వల భవిష్యత్తు రీత్యా ఓ ఆశాదీపంలా ఉంటున్నది.

ప్రతి ఏటా మార్చి నెలలో పోషణ్ పఖ్ వాడా ను, సెప్టెంబరు 1-30 వరకు పోషణ్ మాహ్ ద్వారా ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తున్నారు. 2018 నుంచి ఇంతవరకు ఆరు పోషణ్ పఖ్ వాడాలను, ఆరు పోషణ్ మాహ్ లను నిర్వహించారు. వేరు వేరు ఇతివృత్తాల తో వంద కోట్లకు పైగా పోషణ విజ్ఞాన ప్రధానమైన చైతన్యప్రబోధ కార్యకలాపాలను చేపట్టారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి- కలెక్టర్ రాహుల్ శర్మ



వరంగల్, సెప్టెంబర్ 5 :జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలలో వైద్యులు, సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధుల సమయంలో సమయపాలన, ప్రజలకు అందుబాటులో సేవలు అందించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. గురువారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రోగుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదును కలెక్టర్ పరిశీలించారు. గ్రామాల్లో జ్వరాల బారిన పడకుండా ముందస్తు ట్యాగ్ చేసి ఇంటింటి జ్వర సర్వే చేపట్టాలని కోరారు. విధుల నిర్వహణలో భాగంగా వైద్యుల షెడ్యూల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు. మూడు షిఫ్టుల్లో వైద్యులు అందుబాటులో ఉండే విధంగా షెడ్యూల్ తయారు చేయాలని ఆదేశించారు. ఆగస్టు నెలలో 3,578 మందికి ఓపి, 655 మందికి ఇన్ పేషెంట్స్ కు వైద్య సేవలు అందించారని, 122 ఏఎన్సీ, 12 ప్రసవాలు, 8 ట్యూబెక్టమి శస్త్ర చికిత్సలు చేసినట్లు తెలిపారు. ప్రసవాలు పెంచాలని, ఇందుకొరకు అశల ద్వారా గర్భిణీ మహిళల జాభితా సేకరించి నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు.

ఆసుపత్రి పరిసరాలు, నిర్వహణ అన్ని వేళల్లో పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. పాము, కుక్క కాటు మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. క్రిమిసంహారక మందులు సేవించి బలవన్మరణానికి పాల్పడుతున్న కేసుల గురించి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, ఇన్చార్జి ఎంపీడీవో రామకృష్ణ ఆర్ఐ రాజు, గ్రామ కార్యదర్శి రవికుమార్, వైద్యులు డా.శ్రీకాంత్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వరద బాధితులకు బిజెపి అండగా ఉంటుంది

**- వరద బాధితులకు భోజనం దుస్తులు పంపిణీ చేశాం**
**- ఖమ్మం మున్నేరు వరదల శాయంపై కేంద్రంతో సంప్రదింపులు**
**- వరద ముంపు ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి**
**- విలేకరుల సమావేశంలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు**



ఖమ్మం, సెప్టెంబర్ 5 : (నేటినిజం ప్రతినిధి): మున్నేరు వరద బాధితులకు భారతీయ జనతా పార్టీ తమ వంతు సహాయంగా ముంపు ప్రాంతాలలో భోజనం దుస్తులు పంపిణీ చేశామని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు పేర్కొన్నారు. గురువారం బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మున్నేరు ఉపద్రవం గత 100సంవత్సరాలలో లేనంతగా వరదలు సంభవించాయని దీంతో ప్రాంత ప్రజలు నిరాశ్రయులయ్యార న్నారు. వరద బాధితులకు బిజెపి పార్టీ తరఫున తోచినంత సహాయం చేశామని అన్నారు. వరదలు వచ్చిన కొద్ది సమయంలోనే బాధితులకు సహాయాన్ని అందించామని రాజీవ్ గృహకల్ప, మోతి నగర్, బొక్కల గడ్డ, వెంకటేశ్వర్ నగర్, ప్రకాష్ నగర్ వంటి ప్రాంతాలలో కనీసం పునరావాస కేంద్రాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని అన్నారు. మున్నేరు వరద బాధితుల ప్రాంత ప్రజలకు ఎంతమందికి ప్రభుత్వం ఆసరాగా నిలిచిందో లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాలలో ఇలాగా ఉంటే గ్రామీణ ప్రాంతం తండాలను పట్టించుకోలేదని ఆరోపించారు. కరుణగిరి ప్రాంతంలో పెద్దగుట్ట ఉండేదని అక్కడ రాజీవ్ గృహాలను నిర్మించడానికి గుట్టలను తొలగించారని, దీంతో అక్కడ నివసించే వారికి రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. మున్నేరు వరదలు గురించి కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఖమ్మం వస్తున్నారని వరదల గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామని పేర్కొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ...ఖమ్మం జిల్లాకు వరదలు వచ్చిన వెంటనే రాజకీయాలకు అతీతంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఫోన్ చేసి వరద పరిస్థితి తెలుసుకున్నారని ప్రధాని మోడీ, హోంమంత్రులు సీఎం రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి రాష్ట్రాన్నీ అన్ని విధాలుగా సాయం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నేడు కేంద్ర నాయకులు జిల్లాలో పర్యటిస్తారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఖమ్మం చేరుకుంటారని ముంపు ప్రాంతాలలో పర్యటిస్తారని తెలిపారు. బిజెపి రాష్ట్రానికి ఏమి చేయలేదని విమర్శ చేస్తున్నారని కేంద్రం రాష్ట్రానికి ముందుగానే 1300 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. బిజెపి నాయకులు కార్యకర్తలు సాయం చేసే గుణం ఉన్నవారని ముంపు ప్రాంతాల ప్రజలకు అన్ని విధాలుగా సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, దొంగల సత్యనారాయణ, శ్యామ్ రాథోడ్, నున్నా రవి, నెల్లూరి కోటేశ్వరరావు, చావా కిరణ్, రవి రాథోడ్, దుద్దుకూరి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు..

న్యూ డిల్లీ సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించి సీబీఐ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పును నిరజర్వ్ చేసింది. కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం గురువారం సుదీర్ఘంగా విచారించింది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. లిక్కర్ పాలసీ కేసులో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో అసలు కేజ్రీవాల్ పేరు లేదని సింఘ్వీ వాదించారు. ఇటీవల కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ సీఎం సమాజానికి ప్రమాదకరమేమీ కాదని సుప్రీంకోర్టు పేర్కొందని, బెయిల్‌పై విడుదల చేయాలని రెండుసార్లు సుప్రీంకోర్టు, ఒకసారి ట్రయల్ కోర్టు ఆదేశించాయని ధర్మాసనానికి తెలిపారు. ఒకసారి ఎన్నికల ప్రచారం కోసం సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌ను బెయిల్‌పై విడుదల చేసిందని, మరోసారి ఈడీ కేసులో బెయిల్ లభించిందని చెప్పారు. కేజ్రీవాల్ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారని.. సమాజానికి ప్రమాదం లేదని వాదించారు. రెండేళ్లుగా సీబీఐ ఆయనను అరెస్టు చేయలేదని.. అయితే, జూన్ 26న మాత్రమే అరెస్టు చేశారని ఆరోపించారు. కేజ్రీవాల్ అరెస్ట్ ఒకరకంగా ఇన్సురెన్స్ అరెస్ట్ అని ఆరోపించారు.సీబీఐ తరఫున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. బెయిల్ కోసం మొదట ట్రయల్ కోర్టుకు వెళ్లాలని.. నేరుగా సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడంపై అభ్యంతరం తెలిపారు. సీఎం ప్రత్యేకమైన వ్యక్తి అని.. అందుకు భిన్నమైన పద్ధతిని అవలంభిస్తున్నట్లు కనిపిస్తోందని ఏసీజీ పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. సీబీఐ అరెస్టును సవాల్ చేయడంతో పాటు రెండో పిటిషన్‌లో బెయిల్ కోసం అప్పీల్ చేశారు. ఇంతకు ముందు ఆగస్టు 5న ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. ట్రయల్ కోర్టుకు వెళ్లాల్సిందిగా కోరింది. హైకోర్టులో కేజ్రీవాల్ బెయిల్‌ను వ్యతిరేకిస్తూ బెయిల్‌పై బయటకు వస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని వాదించింది

# నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి.. ఏసీపీ కృష్ణ



కరీంనగర్, సెప్టెంబర్ 5 : గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా నిర్వాహకులు సహకరించాలని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ పేర్కొన్నారు. గురువారం పెద్దపల్లిలో వినాయక మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఏసీపీ కృష్ణ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ వేడుకలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని, మండప నిర్వాహకులు నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపానికి అనుమతి మొదలుకొని వేడుకల్లో భాగంగా తీసుకునే జాగ్రత్తలు పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది రాకుండా సామరస్యంగా వ్యవహరించాలన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖకు సహకరించాలని, అలా కాకుండా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐలు లక్ష్మణ్‌రావు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం, సెప్టెంబర్ 5 : (నేటి నిజం ప్రతినిధి): ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన గార్ల మండలం గోపాలపురం గ్రామాని కి చెందిన కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు ఇమ్మడి గోవిందం మాతృమూర్తి ఇమ్మడి సాయమ్మ, కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన తమ్మినేని సీతయ్య కుమార్తె తమ్మినేని భవ్య శ్రీ మరణించారు. గురువారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమాలలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు ప్రగాఢ సాను భూతి తెలియజేసి మనో ధైర్యం కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ధనియాకుల రామారావు, ఇమ్మడి గోవిందు, బానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య, తమ్మినేని సీతయ్య, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, ఇంజనీ వెంకటేశ్వర్లు, కుర్రి హనుమంతరావు, ఇమ్మడి రమేష్, ఇమ్మడి రామనాథం, ఎర్రబోయిన బిక్షమయ్య, జడ శ్రీను, చింత ఎల్లయ్య, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, గోసు బజారయ్య, గ్యాంగ్ నాయక్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామోద్యోగ్ వికాస్ యోజనలో భాగంగా 300 మంది కుమ్మరులకు ఎలక్ట్రిక్ పోటర్ వీల్స్ పంపిణీ చేసిన కెవిఐసి చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :గ్రామీణ హస్తకళాకారులకు సాధికారత కల్పించేందుకు, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'ఆత్మనిర్భర్ భారత్' చొరవను మరింత ముందుకు తీసుకువెళ్లే దిశగా ఒక ముఖ్యమైన అడుగులో భాగంగా ఈరోజు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఓఎంఇ) ఆధ్వర్యంలోని ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం మరియు అవగాహన శిబిరం. (ఐఎవిఐ) నిర్వహించబడింది. ఈ సందర్భంగా 300 మంది కుమ్మరులకు కెవిఐసి చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ ఎలక్ట్రిక్ పోటర్ వీల్స్ మరియు ట్రైనింగ్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. లబ్ధిదారులను ఉద్దేశించి శ్రీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంతో నడిచే ఆత్మనిర్భర్ మరియు విక్షిత్ భారత్ ప్రచారంలో గ్రామీణ కళాకారులు అంతర్భాగంగా మారుతున్నారని ఉద్ఘాటించారు.తెలంగాణలో ఐఎవిఐ యొక్క గ్రామోద్యోగ్ వికాస్ యోజన విజయాన్ని శ్రీ కుమార్ హైలైట్ చేసన్తా, గత మూడు సంవత్సరాలలో, ఐఎవిఅ 1,240 మంది కళాకారులకు శిక్షణనిచ్చిందని మరియు ఆకు పలకల తయారీ, చింతపండు ప్రాసెసింగ్, తేనె మిషన్, పాదరక్షల తయారీ, టర్న్‌వుడ్ వంటి వివిధ రంగాలలో 2,084 టూల్‌కిట్‌లను పంపిణీ చేసిందని పేర్కొన్నారు. వేస్ట్‌వుడ్ క్రాఫ్ట్‌లు, ఎలక్ట్రీషియన్ మరియు ప్లంబర్ సేవలు మరియు ఎలక్ట్రిక్ పోటర్ వీల్స్. ఈ ప్రయత్నాలు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ యువత, మహిళలు మరియు చేతివృత్తుల వారికి ఉపాధి అవకాశాలు మరియు ఆదాయ స్థాయిలను గణనీయంగా పెంచాయి. ఉపాధి కల్పనలో ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం పాత్రను కూడా ఆయన ప్రధానంగా ప్రస్తావిం చారు. ఈ పథకం కింద, KVIC తెలంగాణ 17,622 కొత్త యూనిట్లను స్థాపించింది, 160,178 వ్యక్తులకు ఉపాధి కల్పిస్తోంది. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి, KVIC రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి దోహదపడే మార్జిన్ మనీ సబ్సిడీగా -639.97 కోట్లు పంపిణీ చేసింది. తన ప్రసంగంలో, శ్రీ కుమార్ ఖాదీ శాశ్వతమైన వారసత్వం, ప్రాముఖ్యత గురించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు, దీనిని "ఆత్మనిర్భర్ భారత్ ఆత్మ" మరియు "గ్రామీణ భారతదేశ ఆర్థిక వ్యవస్థకు పునాది"గా అభివర్ణించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఖాదీ అపూర్వమైన వృద్ధిని సాధించిందని ఆయన సూచిం చారు. 2013-14 ఆర్థిక సంవత్స రంలో -31,154.20 కోట్లుగా ఉన్న ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల అమ్మకాలు 202 3-24 ఆర్థిక సంవత్సరంలో ఐదు రెట్లు పెరిగి -1,55,673.12 కోట్లకు చేరుకున్నా యి. ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల టర్నోవర్ -1.55 లక్షల కోట్ల మార్కు ను అధిగమించి, 10.17 లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించడం స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా ఈ గొప్ప విజయాన్ని సూచిస్తుంది. ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారులు, పౌరులు, KVIC తో పాటు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రజా పాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా..?

**-తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ దిలీప్ అక్రమ అరెస్ట్‌పై కేటీఆర్ ఫైర్**

హైదరాబాద్ సెప్టెంబర్ 5 (ఎకిస్ ప్రెస్ న్యూస్ ); : తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్ అక్రమ అరెస్ట్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా..? అని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్, తెలంగాణవాది కొణతం దిలీప్‌ను పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు.కొంతకాలంగా ప్రభుత్వ అసమర్థ చేతగాని తనాన్ని దిలీప్ ప్రశ్నించటాన్ని రేవంత్ సర్కార్ తట్టుకోలేకపోతోంది. కొన్ని రోజుల క్రితం కూడా తప్పుడు కేసులో ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తే హైకోర్టు చీవాట్లు పెట్టిన బుద్ధి రాలేదు. ఎలాగైనా దిలీప్ గొంతునొక్కాలన్న ఉద్దేశంతో మరోసారి అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు. కనీస సమాచారం కూడా ఇవ్వకుండా ఏ కేసులో అదుపులోకి తీసుకుంటున్నారో కూడా చెప్పకుండా అరెస్ట్ చేశారని కేటీఆర్ పేర్కొన్నారు.అక్రమ అరెస్ట్‌లు, నిర్బంధాలతో పాలన కొనసాగించవచ్చునుకుంటే అది మీ భ్రమే. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అక్రమ నిర్భందాలు చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాళ్లు మరింత మంది పుట్టుకొస్తారు. అక్రమంగా అదుపులోకి తీసుకున్న దిలీప్‌ను తక్షణమే విడుదల చేయాలి. 9 నెలలుగా తెలంగాణలో వాక్ స్వాతంత్రం లేదు. నిరంకుశ పాలన సాగుతోందని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# హోటల్‌లో విద్యుత్ షాక్.. కార్మికుడి మృతి

హైదరాబాద్, సెప్టెంబర్ 5 :అమీర్‌పేటలోని అమోఘ హోటల్‌లో విద్యుత్ షాక్‌కు గురై.. హోటల్‌లో పనిచేసే ఓ కార్మికుడు మృతి చెందాడు. ఎస్ఆర్ నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి కథనం ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన అమిత్(23), అతడి సోదరుడు పాశ్వాన్‌తో కలిసి అమీర్‌పేట సత్యం మాల్ సమీపంలోని అమోఘ హోటల్‌లో కార్మికులుగా పనిచేస్తున్నారు. బుధవారం ఉదయం 9 గంటల సమమంలో హోటల్‌లో వెట్ గ్రైండర్‌పై పనిచేస్తుండగా.. ఆ గ్రైండర్‌కు విద్యుత్ సరఫరా అయ్యింది.

దీంతో పెద్ద శబ్దం వచ్చింది. తోటి కార్మికులు చూడగా విద్యుత్‌షాక్‌తో అమిత్ కిందపడిపోయాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని తోటి కార్మికులు వెంటనే సమీపంలోని దవాఖానకు తరలించారు.

పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు మృతి చెందినట్లు నిర్ధారించారు. అమిత్ సోదరుడు పాశ్వాన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

హోటల్‌లో ఎటువంటి రక్షణ ఏర్పాట్లు లేకపోవడం, యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు గుర్తించిన ఎస్ఆర్ నగర్ పోలీసులు.. హోటల్ యజమాని రంగనాథ్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నేత

## - డా.కోట రాంబాబు




ఖమ్మం, సెప్టెంబర్ 5 : (నేటినిజం ప్రతినిధి): మధిర మున్సిపాలిటీలోని ఎస్సీ కాలనీ నందు సీనియర్ నాయకులు గద్దల అక్కులు అనారోగ్యంతో అకాల మరణం పొందగా వారి మృతదేహానికి నివాళులు అర్పించారు.

వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అనంతరం మధిర మండలం సిరిపురం గ్రామంలో వడ్లకుంట యేసు అనారోగ్యంతో ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ కు అస్వస్థత.. వైరల్ ఫీవర్ తోనే వరదల సమీక్షలు

అమరావతి, సెప్టెంబర్ 5 :ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వైరల్ ఫీవర్‌తో ఇబ్బంది పడుతున్నారు.. ఫీవర్ తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్నారు. యితే, అస్వస్థతతో ఉన్నప్పటికీ నేడు తన నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్ అధికారులతో సమావేశమయ్యారు. వరద పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు..

వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని, సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు పవన్ . పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోతే అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు.. దోమల బెడద తీవ్రత ఉన్నందున.. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు.. మరోవైపు.. స్వచ్ఛమైన తాగు నీరు సరఫరా చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకొంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలని దిశానిర్దేశం చేశారు.

అనంతరం ఏలేరు రిజర్వాయర్ కి వరద ముప్పుపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారు.. ప్రస్తుతం డిప్యూటీ సీఎం వైద్యుల సూచనలు తీసుకొంటున్నారు. మరోవైపు పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులు సైతం వైరల్ ఫీవర్‌తో ఇబ్బందిపడుతున్నట్లు సమాచారం..

# మున్సిపల్ వైస్ చైర్మన్ వ్యాపార సముదాయం షెట్టర్లు కూల్చివేత

## -ప్రమాణాలు పాటించలేదంటూ ఫిర్యాదు
## -కోర్టు తీర్పుపై స్పందించిన అధికారులు

సిరిసిల్ల, సెప్టెంబర్ 5 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సాక్షాత్తు మున్సిపల్ వైస్ చైర్మన్ దుకాణ సముదాయ నిర్మాణంలో ప్రమాణాలు



పాటించకపోవడంపై ఆగ్రహిస్తూ పలువురు కోర్టు మెట్లు ఎక్కారు. విచారణ జరిపిన అనంతరం న్యాయస్థానం ఆదేశాలతో మున్సిపల్ అధికారులు కదిలారు.

సదరు వ్యాపార సముదాయానికి సంబంధించిన షెట్టర్లను గురువారం తొలగించారు. సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల్ జిల్లా కేంద్రంలో వ్యాపార సముదాయాన్ని నిర్మించాడు.

ఈ విషయంలో ప్రమాణాలు పాటించడం లేదంటూ కొందరు అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించకపోవడంతో కోర్టును ఆశ్రయించారు.

ఎట్టకేలకు కోర్టు ఆదేశాలతో కదిలిన మున్సిపల్ అధికారులు గురువారం షెట్టర్లు తొలగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నిబంధన పాటించని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామన్నారు. సాక్షాత్తు మున్సిపల్ వైస్ చైర్మన్ సముదాయం పైన మున్సిపల్ అధికారులు బుల్డోజర్లతో షెట్టర్లు తొలగించిన విషయం చర్చనీయాంశంగా మారింది.

# రోడ్లు, రైల్వేలు విమానాల ద్వారా ఈశాన్య ప్రాంతానికి, ఢిల్లీకి మధ్య దూరాన్ని తగ్గించిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (ఏటీఎఫ్) మధ్య కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా సమక్షంలో, ఒక నిర్ణయ పత్రంపై సంతకాలు చేశాయి. శాంతియుత, సుసంపన్నమైన, తిరుగుబాటు రహిత ఈశాన్య ప్రాంతంకోసం ప్రధాని కనబరుస్తున్న దార్శనికత నేపథ్యంలో ఈ ఒప్పందం కీలక విజయం. త్రిపుర ముఖ్యమంత్రి ప్రొఫెసర్ మాణిక్ సాహా , హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, త్రిపుర ప్రభుత్వ సీనియర్ అధికారులు కూడా ఈ అంగీకార పత్రంపై జరిగిన సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా మాట్లాడుతూ ఈ రోజు మొత్తం దేశానికీ, త్రిపురకూ చాలా ముఖ్యమైన రోజు అని అన్నారు. శ్రీ మోదీ ప్రభుత్వంపై విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ 35 ఏళ్ల సుదీర్ఘ సంఘర్షణకు ముగింపు పలకడం ద్వారా ఎన్ఎల్ఎఫ్టీ, ఏటీటీఎఫ్ సంస్థలు త్రిపుర అభివృద్ధి పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించాయని అన్నారు.

శ్రీ నరేంద్ర మోదీ దేశానికి ప్రధానమంత్రి అయినప్పటి నుండి శాంతిచర్చల ద్వారా సమర్థమైన , అభివృద్ధి చెందిన ఈశాన్య రాష్ట్రాన్ని సాధించాలనే దార్శనికతను ఆవిష్కరించారని శ్రీ అమిత్ షా అన్నారు. రోడ్డు, రైలు, విమాన మార్గాల ద్వారా న్యూఢిల్లీ, ఈశాన్య రాష్ట్రాల మధ్య దూరాన్ని తగ్గించారని శ్రీ అమిత్ షా అన్నారు. అంతే కాదు ప్రజల హృదయాల్లోని వ్యత్యాసాలను కూడా ప్రధాని మోదీ తొలగించారని శ్రీ షా వివరించారు. 'అష్టలక్ష్మి', 'పూర్వోదయ' భావనలను కలపడం ద్వారా త్రిపుర సహా మొత్తం ఈశాన్య ప్రాంతాలను అభివృద్ధి చేయాలని భారత ప్రభుత్వం సంకల్పించిందని, ఇందులో నేటి ఒప్పందం ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అన్నారు.

నేటి నిర్ణయ పత్రం ఈశాన్య రాష్ట్రాలకు సంబంధించి 12వ ఒప్పందం కాగా, త్రిపురకు సంబంధించిన మూడో ఒప్పందం అని కేంద్ర హోంమంత్రి ప్రత్యేకంగా చెప్పారు. ఈ ఒప్పందాల ద్వారా దాదాపు 10 వేల మంది తిరుగుబాటుదారులు ఆయుధాలు వదులుకుని ప్రధాన స్రవంతిలో చేరారని ఆయన తెలిపారు. ఈ 12 ఒప్పందాలు వేలాది మంది అమాయకుల ప్రాణాలు పోకుండా కాపాడడంలో ప్రధాన పాత్ర పోషించాయని ఆయన అన్నారు.

ఎన్ఎల్ఎఫ్టీ, ఏటీటీఎఫ్ సంస్థలతో ఈరోజు కుదిరిన ఒప్పందం ప్రకారం 328 మందికి పైగా సాయుధ కార్యకర్తలు హింసను విడనాడి జనజీవన స్రవంతిలో చేరి, అభివృద్ధి చెందిన త్రిపుర నిర్మాణానికి మాత్రమే కాకుండా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి కృషి చేస్తారని శ్రీ అమిత్ షా అన్నారు. హింసను విడనాడే వారు దేశం గర్వించదగ్గ పౌరులుగా, అభివృద్ధి చెందిన త్రిపుర నిర్మాణానికి దోహదపడతారని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం, ప్రజలు ఆయుధాలు చేపట్టేలా చేసిన కారణాలను తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం హృదయపూర్వకంగా కృషి చేస్తోందని శ్రీ షా చెప్పారు. ఇందుకోసం అన్ని ఒప్పందాల అమలు కోసం, అన్ని రకాల సున్నితత్వాలను పరిగణనలోకి తీసుకుని కృషి చేయడం జరుగుతోందని అన్నారు. త్రిపుర గిరిజనుల సమగ్రాభివృద్ధికి కేంద్రం రూ.250 కోట్ల ప్రత్యేక ప్యాకేజీకి ఆమోదం తెలిపిందని తెలిపారు.

అన్ని ఒప్పందాలను మోదీ ప్రభుత్వం అక్షరాలా అమలు చేసిందని కేంద్ర హోంమంత్రి అన్నారు. ప్రతి ఒప్పందాన్ని మనస్ఫూర్తిగా అమలు చేయడం శ్రీ మోదీ ప్రభుత్వ ప్రత్యేకత అని ఆయన అన్నారు. బ్రూ-రియాంగ్ ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత, నేడు వేలాది మంది బ్రూ-రియాంగ్ సోదరులు తమ ఇళ్లలో నివసిస్తున్నారని ఆయన తెలిపారు. వారి పిల్లలు మంచి పాఠశాలల్లో చదువుతున్నారు. ఉపాధిని పొందుతున్నారు. అంతే కాదు వారు భారత ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల అన్ని ప్రజా సంక్షేమ పథకాల పూర్తి ప్రయోజనాలను పొందుతున్నారని శ్రీ అమిత్ షా వివరించారు. ఈ ఒప్పందానికి ప్రభుత్వం కూడా పూర్తిగా కట్టుబడి ఉంటుందని, అందరి అంచనాలను అందుకోవడానికి కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అన్ని విధాలా కృషి చేస్తుందని హోం మంత్రి తెలిపారు. సాధికార త్రిపుర నిర్మాణానికి అందరూ కలిసి పని చేయడం జరుగుతుందని అన్నారు.

శ్రీ మోదీ ప్రభుత్వం 2015లోనే త్రిపుర నుంచి సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం (ఎఎఫ్ఎస్‌పిఎ)ని ఎత్తివేసిందని, ఈశాన్య ప్రాంతంలోని అనేక ప్రాంతాల నుంచి కూడా దానిని ఉపసంహరించుకున్నామని శ్రీ అమిత్ షా చెప్పారు. సాయుధ బలగాలను మోహరించే బదులు, ఈశాన్య సంస్కృతి, భాషలు, గుర్తింపు, ముఖ్యంగా గిరిజన తెగల పరిరక్షణ, అభివృద్ధి ద్వారా మొత్తం ఈశాన్య ప్రాంత అభివృద్ధికి శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు.

# జనవరి 1 నుంచి దేశంలో ఏ బ్యాంకు నుంచైనా ఈపీఎస్ పెన్షన్: డాక్టర్ మాండవీయ

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 5 :కేంద్రీకృత పింఛను చెల్లింపుల విధానం (సెంట్రలైజ్డ్ పెన్షన్ పేమెంట్స్ సిస్టమ్- సీపీపీఎస్) ప్రతిపాదనను కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రి, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్, ఈపీఎఫ్ చైర్ పర్సన్ ఈ రోజు ఆమోదించారు. జాతీయ స్థాయిలో కేంద్రీకృత వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా దేశవ్యాప్తంగా ఏ బ్యాంకు నుంచైనా, ఏ బ్యాంకు శాఖ ద్వారా అయినా పెన్షన్ తీసుకునే వెసులుబాటు సీపీపీఎస్ కల్పిస్తుంది.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి డాక్టర్ మాన్ సుఖ్ మాండవీయ మాట్లాడుతూ "ఈపీఎఫ్ఓ ఆధునికీకరణలో కేంద్రీకృత పింఛను చెల్లింపుల విధానం(సీపీపీఎస్) కీలక మైలురాయిగా నిలిచిపోతుంది. దేశంలో ఏ ప్రాంతంలో ఉన్న బ్యాంకు శాఖ నుంచైనా పెన్షన్ తీసుకునే వెసులుబాటు కల్పించడం ద్వారా ఎన్నో ఏళ్లుగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అలాగే పెన్షన్ పంపిణీ సమర్థంగా చేసేందుకు వీలవుతుంది. ఈపీఎఫ్ఓను మరింత పటిష్టంగా, సత్వరం స్పందించే సాంకేతిక ఆధారిత వ్యవస్థగా మార్చడానికి చేపడుతున్న ప్రయత్నాల్లో ఇది కీలకమైన దశ. దీని ద్వారా సభ్యులు, పింఛనుదారులకు మెరుగైన సేవలు అందించడానికి కట్టుబడి ఉన్నాం" అన్నారు.

ఈ కేంద్రీకృత పింఛను చెల్లింపుల విధానం ద్వారా ఈపీఎఫ్ఓకు చెందిన 78 లక్షలకు పైగా ఈపీఎస్ పింఛనుదారులకు లబ్ధి చేకూరుతుందని అంచనా. అధునాతన ఐటీ, బ్యాంకింగ్ టెక్నాలజీలను ఉపయోగించడం ద్వారా, పెన్షనర్లకు ఎలాంటి అవరోధాలు లేని, సమర్థమైన సేవలు లభిస్తాయి.

పింఛనుదారు ఒక చోటు నుంచి మరో ప్రదేశానికి వెళ్లినప్పుడు, బ్యాంక్ లేదా బ్రాంచ్ ని మార్చినప్పుడు పెన్షన్ చెల్లింపు ఆర్డర్ (పీపీఓ)ను ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి బదిలీ చేయాల్సిన అవసరం లేకుండా దేశంలో ఎక్కడి నుంచైనా పెన్షన్ చెల్లించేలా సీపీపీఎస్ వీలు కల్పిస్తుంది. పదవీ విరమణ తర్వాత స్వగ్రామానికి వెళ్లే పింఛనుదారులకు ఇది ఊరటనిస్తుంది.

ప్రస్తుతం చేపడుతున్న ఈపీఎఫ్ఓ ఐటీ ఆధునికీకరణ ప్రాజెక్టు 'సెంట్రలైజ్డ్ ఐటీ ఎనేబుల్డ్ సిస్టమ్(సీఐటీఈఎస్ 2.01)' లో భాగంగా జనవరి 1, 2025 నుంచి ఈ విధానాన్ని అమలు చేస్తారు. తదుపరి దశలో సీపీపీఎస్- ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ (ఏబీపీఎస్)గా మారుతుంది.

వికేంద్రీకృత పాత పెన్షన్ చెల్లింపుల విధానంలో వచ్చిన మార్పే సీపీపీఎస్. ప్రతి జోనల్/ప్రాంతీయ ఈపీఎఫ్ఓ కార్యాలయం 3 లేదా 4 బ్యాంకులతో మాత్రమే వేర్వేరు ఒప్పందాలు కొనసాగిస్తున్నాయి. పింఛను తీసుకోవడం ప్రారంభించిన సమయంలో పింఛనుదారులు ధ్రువీకరణ కోసం శాఖా కార్యాలయాన్ని సందర్శించాల్సిన అవసరం ఉండదు. అలాగే విడుదలైన వెంటనే పింఛను జమ అవుతుంది. వీటికి అదనంగా, కొత్త వ్యవస్థకు మారిన తర్వాత పెన్షన్ పంపిణీలో ఖర్చు గణనీయంగా తగ్గుతుందని ఈపీఎఫ్ఓ ఆశిస్తోంది.

# పీఎల్ఐ ఏసీసీ పథకం కింద బిడ్డర్‌కు 10 జీడబ్ల్యూహెచ్ సామర్థ్యాన్ని కేటాయించిన ఎంహెచ్ఐ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :అడ్వాన్స్ డ్ కెమిస్ట్రీ సెల్ (ఏసీసీ) బ్యాటరీ స్టోరేజ్ కోసం ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకం కింద బిడ్డర్ ఎంపికను విజయవంతంగా పూర్తి చేసినట్లు భారత భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఐ) ప్రకటించింది. క్యూసీబీఎస్ విధానంలో ఉత్పత్తి లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకం కింద రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 10 జీడబ్ల్యూహెచ్ ఏసీసీ సామర్థ్యాన్ని దక్కించుకుంది. దేశీయ తయారీ సామర్థ్యాన్ని పెంపొందించడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం అలాగే ఏసీసీ బ్యాటరీ తయారీలో దేశాన్ని గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టే దిశగా ఈ చొరవ మరో అడుగు అవుతుంది.

భారీ పరిశ్రమల శాఖ (ఎమ్‌హెచ్ఐ) 10 జీడబ్ల్యూహెచ్ అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ (ఏసీసీ) తయారీకి ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్‌ల (పీఎల్ఐ) కోసం గ్లోబల్ టెండర్ కింద ఏడుగురు బిడ్డర్ల నుండి బిడ్‌లను స్వీకరించింది. ఈ ప్రాజెక్ట్ గరిష్ట బడ్జెట్ వ్యయం రూ.3,620 కోట్లుగా జనవరి 24న ప్రకటించింది.

మొత్తం 70 జీడబ్ల్యూహెచ్ సామర్థ్యం గురించిన ఈ టెండర్ కోసం బిడ్‌లను సమర్పించిన బిడ్డర్‌లలో (అక్షర క్రమంలో) ఏసీఎంఈ క్లీన్‌టెక్ సొల్యూషన్స్, అమర రాజా అడ్వాన్స్ డ్ సెల్ టెక్నాలజీస్, అన్వీ పవర్ ఇండస్ట్రీస్, జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్, లూకాస్ టీవీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అలాగే వారీ ఎనర్జీస్ ఉన్నాయి.

మొత్తం ఏడు బిడ్లను పరిశీలించి, ఆర్ఎఫ్‌పీ అవసరాలకు అనుగుణంగా ఉన్న ఆరు కంపెనీలను ఫైనాన్షియల్ ఎవల్యూషన్ కోసం ఎంపిక చేశారు. దీని ప్రకారం, భారత ప్రభుత్వ సీపీపీ పోర్టల్ ద్వారా ఆర్ఎఫ్‌పీ పారదర్శక గ్లోబల్ టెండర్ ప్రక్రియలో టెక్నికల్ ఎవల్యూషన్ ఫలితాల ప్రకటన తర్వాత, అర్హత పొందిన బిడ్డర్‌లకు చెందిన ఆర్థిక బిడ్లను ఆగస్ట్ 2న తెరిచారు.

క్వాలిటీ అండ్ కాస్ట్ బేస్డ్ సెలక్షన్ (క్యూసీబీఎస్) విధానంలో షార్ట్ లిస్ట్ చేసిన బిడ్డర్ల ఆధారంగా తుది పరిశీలన చేశారు. అలాగే బిడ్డర్లను వారి సాంకేతిక, ఆర్థిక ఉమ్మడి స్కోర్‌ల ఆధారంగా ర్యాంకులు కేటాయించారు. అత్యధిక స్కోర్‌తో షార్ట్ లిస్ట్ అయిన బిడ్డర్ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు 10 జీడబ్ల్యూహెచ్ పీఎల్ఐ ఏసీసీ సామర్థ్యాన్ని మంత్రిత్వ శాఖ కేటాయించింది. అలాగే మిగిలిన అయిదు షార్ట్ లిస్ట్ చేసిన బిడ్డర్లను వారి ర్యాంక్ ప్రకారం ర్యాంక్ ఎఏ నుండి ప్రారంభమయ్యే వెయిటింగ్ లిస్టులో ఉంచారు. ప్రోగ్రాం కింద వెయిట్ లిస్ట్ లో ఉన్న బిడ్డర్లలో ఏసీఎమ్‌ఈ క్లీన్‌టెక్ సొల్యూషన్స్, (వెయిట్‌లిస్ట్ 1), అమర రాజా అడ్వాన్స్ డ్ సెల్ టెక్నాలజీస్ (వెయిట్‌లిస్ట్ 2), వారీ ఎనర్జీస్ (వెయిట్‌లిస్ట్ 3), జేఎస్‌డబ్ల్యూ నియో (వెయిట్‌లిస్ట్ 4) అలాగే లూకాస్ టీవీఎస్ (వెయిట్‌లిస్ట్ 5)గా ఉన్నాయి.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో పిఐబి ప్రముఖ పాత్ర- జిల్లా పాలనాధికారి గౌతమ్ పోట్రు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న చాలా సంక్షేమ పథకాలు అట్టడుగు స్థాయిలో ఉన్న వారికి చేరడం లేదు, అవి వారికి చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే... ఆ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరాయా లేదా అని నిర్ధారించుకొని వార్తలు రాయాల్సిన బాధ్యత మాత్రం పాత్రికేయులదేనని శ్రీ ఈటల రాజేందర్, మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు అన్నారు.. ఈ రోజు మేడ్చల్ మల్కాజ్ గిరి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పత్రికా సమాచార కార్యాలయం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన వార్తలాప్ - వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమగ్ర సమాచారం మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి) ప్రముఖ పాత్ర పోషిస్తోందని ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పాలనాధికారి శ్రీ గౌతమ్ పోట్రు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఐబి లాంటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయం నేడు మన మధ్యకు వచ్చి జిల్లా స్థాయిలో వర్క్ షాప్‌లను నిర్వహిస్తోందని, ఇందుకు పిఐబి బృందాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు.. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయో దానికి సంబంధించిన ఫీడ్బ్యాక్ అందించాల్సిన బాధ్యత పాత్రికేయులదేనని పాలనాధికారి అన్నారు.



కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధీనంలోని పత్రికా సమాచార కార్యాలయం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తోందని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు, మీడియా కు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం ముఖ్య పాత్ర పోషిస్తోందని తెలంగాణ రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ తన స్వాగతోపన్యాసం లో తెలిపారు.

జర్నలిస్టులు నైతిక విలువలు పాటిస్తూ, కచ్చితమైన వార్తలను సేకరించి ప్రజలకు మరిన్ని మంచి వార్తలు అందేలా చూడాలని, మనం వార్తలు రాసే ముందు నిర్ధారణ చేసుకోవడం చాలా ముఖ్యమని ఉమా మహేశ్వర రావు అన్నారు. ఈ డిజిటల్ యుగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మనల్ని మనం నవీకరించుకుంటూ వార్తలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు .మీడియా లో విలువలు, అభివృద్ధి జర్నలిజం, అంశాలపై ఆయన మాట్లాడారు. కృత్రిమ మేధ(ఏఐ) రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది.. ఇది మంచి పరిణామమే కావొచ్చు. అయితే ఈ సాంకేతికను కొందరు వేరే వాటికి ఉపయోగిస్తుండడం కలవర పెడుతోంది. కేవలం ఫొటోలు, వీడియోలే కాదు వాయిస్‌ను కూడా ఫేక్ చేయవచ్చు. సాంకేతికతను సరైన విధంగా వాడుకోవాల్సిన సామాజిక బాధ్యత పౌరులుగా మనందరి పై ఉందని సతేంద్ర గుప్తా అన్నారు.

ఈ కార్యక్రమంలో పత్రికా సమాచార కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ డా. మానస్ కృష్ణ కాంత్ పిఐబి అధికారులు శ్రీమతి గాయత్రి,శ్రీ శివ చరణ్ రెడ్డితో పాటు మేడ్చల్ మల్కాజ్ గిరి డీపీఆరో శ్రీమతి స్వర్ణ లత కూడా పాల్గొన్నారు.

# ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపిస్తాం- సీపీ శ్రీనివాస్

ఆదిలాబాద్, సెప్టెంబర్ 5 :: ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపిస్తామని రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ తెలిపారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో తుడుందెబ్బ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం సీపీని నేతలు కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? దాడికి గురైన ఆదివాసి మహిళకు తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామన్నారు. మహిళపై దాడి చేసిన మగ్దూను అరెస్ట్ చేసి జైలుకు పంపడం జరిగిందని అని చెప్పారు.

అన్నివర్గాల ప్రజలు సంయమనం పాటించాలని, రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేయకూడదని ఆయన చెప్పారు. ఇచ్చిన వినతి పత్రాన్ని తమ శాఖ ఉన్నతాధికారుల, జిల్లా పాలనాధికారి ద్వారా ప్రభుత్వానికి పంపించనున్నట్లు ఆయన తెలిపారు. నిందితునికి కఠిన శిక్ష పడేలాగా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఆదివాసీ నేతలతో ఆయన మాట్లాడారు.

ఆయన వెంట మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, బెల్లంపల్లి ఏఆర్ డీఎస్పీ సురేందర్, స్పెషల్ పార్టీ ఆర్.ఐలు సంపత్ కుమార్, వామన్ కుమార్, స్థానిక ఎస్సై గుండేటి రాజ వర్ధన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు రాయిసీడం కాలి, ఉపాధ్యక్షుడు ఉర్వేత దర్ము, కోశాధికారి తొడసం గంగు పటేల్, జిల్లా, మండల నేతలు మెస్రం రాజ్ కుమార్, పెంద్రం రాజేష్, పి.సుధాకర్, వసంత్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# సీబీసీఐడీ కాలనీలో తాగునీటి సమస్యలను పరిష్కరించాలి : ఎమ్మెల్యే మాధవరం



హైదరాబాద్, సెప్టెంబర్ 5 : కేపీహెచ్‌బీ కాలనీ, సీబీసీఐడీ కాలనీలో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుఅధికారులను ఆదేశించారు. గురువారం కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని సీబీసీఐడీ కాలనీ, కాలనీ 3వ ఫేజ్‌లోని బస్తీదవాఖాన, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీబీసీఐడీ కాలనీలో అధిక సామర్థ్యం పైప్‌లైన్ వేసిన తర్వాత ఆ పైప్‌లైన్‌లకు పాత నల్లా కనెక్షన్‌కు అనుసందానం చేయలేదని, తద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఈ సమస్యను పరిష్కరించేలా జలమండలి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని బస్తీ దవాఖానాలో పేదలకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు అందుబాటులో ఉండి..వారికి సరిపడ మందులు అందించాలన్నారు. బస్తీ దవాఖానాలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో పాటు చుట్టూరా ప్రహరి గోడను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

అలాగే పట్టణ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో సరైన వసతులు లేకపోవడం వల్ల వైద్యులు, కాలనీ ప్రజలు ఇబ్బందులు పడాల్సివస్తుందని, ఈ సమస్య పరిష్కారం కావాలంటే? పాత భవనాన్ని కూల్చి కొత్త భవనాన్ని నిర్మించాలన్నారు. కాలనీలో పేద ప్రజల కోసం ఆరోగ్య కేంద్రం భవనాన్ని నిర్మించేలా కృషి చేస్తానన్నారు.

# ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలి

## - పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలి
## -ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ పిలుపు



మేడ్చల్ సెప్టెంబర్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఆదిలీల ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీవాణి చందేల్ ఆధ్వర్యంలో గురువారం ఘట్కేసర్ లోని ఎన్ ఎఫ్ సి నగర్ లో ఉచితంగా వినాయకుల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉచిత గణేషుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు

ఈ సందర్భంగా పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి వినాయకులు వాడి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ముల్లి జంగయ్య యాదవ్ ఎన్ఎఫ్సీ నగర్ కౌన్సిలర్ కొమ్ము గాని రమాదేవి మైపాల్ గౌడ్, ఏడవ వార్డు కౌన్సిలర్ సాలూరు నాగజ్యోతి ఎన్ఎఫ్ సి నగర్ వార్డు నెంబర్ 2 అధ్యక్షులు యాదగిరిరావు ఎన్ ఎఫ్ సి నగర్ మహిళా నాయకురాలు మమతా శర్మ ఆదిలీల ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి నల్ల నాగేంద్రరావు భబితారాణి, గజానంద్, బాల్రెడ్డి, నల్ల శివ తదితరులు పాల్గొన్నారు

# 3 ఫ్లాగ్ షిప్ డిజైనర్ స్టోర్స్ ని ప్రారంభించడంతో డిజైనర్ హబ్ గా హైదరాబాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 5 : ఇప్పుడు హైదరాబాద్ దేశంలోనే అతిపెద్ద డిజైనర్ హబ్ గా అవతరించింది. దానికి కారణం భారతదేశంలోనే ప్రముఖ డిజైనర్లుగా పేరు పొందిన రాహుల్ మిశ్రా, అబ్రహాం అండ్ ఠాకూర్-సత్యపాల టీమ్ ఇక్కడ తమ ఫ్లాగ్ షిప్ స్టోర్స్ ని ప్రారంభించారు. ఇవి హైదరాబాద్ లోని సత్వా సిగ్నేచర్ టవర్ లో ఏర్పాటు చేశారు. ఈ ల్యాండ్‌మార్క్ ఈవెంట్ ద్వారా హైదరాబాద్ ఫ్యాషన్ ల్యాండ్‌స్కేప్ సరికొత్తగా పునర్నిర్వచించబడుతుంది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో లగ్జరీ రిటైల్ అండ్ హై-ఎండ్ డిజైన్‌కు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుంది. హైదరాబాద్ కు ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. అందులోనూ వస్త్రాలప రంగా కూడా హైదరాబాద్ కు ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. ఈ నగరం గొప్ప సాంస్కృతిక వస్త్రాలతో నిండిన నగరం. ఈ నగరం శక్తివంతమైన సాంస్కృతిక వారసత్వం, సమకాలీన ఫ్యాషన్ రెండించి మిళితంగా ఉంటుంది. అందుకే భారతదేశంలోని ప్రముఖ డిజైనర్ ల క్రియేటివ్ విజన్ ను దర్శించడానికి ఇది సరైన వేదికగా మారుతుంది. అత్యంత కష్టమైన హస్తకళకు, వస్త్రాల వినూత్న వినియోగానికి ప్రసిద్ధి చెందిన రాహుల్ మిశ్రా తన స్పెషల్ కలెక్షన్ ను హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. ఆయనతో పాటు ప్రఖ్యాత అబ్రహం అండ్ ఠాకోర్ లేబుల్ వెనుక ఉన్న క్రియేటివ్ విజనరీస్ అయినటువంటి డేవిడ్ అబ్రహం అండ్ రాకేష్ ఠాకోర్ కూడా తమ స్పెషల్ కలెక్షన్ ను హైదరాబాద్ వాసుల కోసం అందుబాటులోకి తీసుకువచ్చారు.

